REGD: NO. H. 18 విడిప్రతి 0-20 న.పై. 19-6-64 శుక్రవారం

ఆంధ్రపత్రిక

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

నంపుటి 36] నంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [నంచిక 25

పంచాయతీల ప్రహసనం

తెలంగాణాలో మంత్రులమధ్య వైరాలు

పార్టీ రాజకీయాలకు, ముఠాలకూ మన గ్రామాలను ఎంతదూరంవుంచాలని పంచాయతీరాజ్యం కోసం గాంధీజీ లాంటి నాయకులు కలలుగన్నారో, ఈనాడు గ్రామాలు వాటికంత అలవాలమైపోయాయి.

కొన్నితరాలనుంచివస్తున్న వైరాలు, కక్షలు పంచాయతీ ఎన్నికల సందర్భంలో విషమరూపందాల్చడం, వాటి కారణంగా కొత్తదెబ్బలాటలు, ఒకవ్యక్తి హత్యలు జరగడంలో ఆశ్చర్యంలేదు. రాయలసీమ లాంటిప్రాంతంలో ఇలాంటి దుర్ఘటనలు వరిపొలైపోయాయి. గతవారంతో ముగిసిన పంచాయతీఎన్నికల్లోకూడా ఇలాంటి దుస్సంఘటనలు అక్రాంతంలో జరిగాయి. కాని వ్యక్తిగతమైన, ఒకొకప్పుడు కుల పరమైన ఈ విరోధాలు రాజకీయస్వరూపం దాల్చి, ప్రజాజీవనాన్ని, రాజకీయాలను కలుషితం చేయకుండావుండాలంటే రాజకీయపార్టీలనాయకత్వం బాధ్యతాయుతంగా ప్రవర్తించడమేకాక, ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలలో రాజకీయచైతన్యం, వర్గ చైతన్యం పెంపొందించే యత్నంచేయాలి.

హైదరాబాదులేఖ
మా విలేఖరి

కాంగ్రెసునాయకులకు ఇలాంటిలంపటం లేశమాత్రం లేదనడానికి గత పక్షంరోజుల నుంది ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పంచాయతీరాజ్యపంస్థ ఎన్నికల తతంగమే తార్కాణం.

డాక్టర్ చెన్నారెడ్డిగారు పంచాయతీ రాజ్యంమంత్రిగావున్నప్పుడు పంచాయతీ సమితుల ఎన్నికల్లో జరుగుతున్న అవకతవకలగురించివచ్చిన తీవ్రమైన విమర్శల దృష్టితో, పంచాయతీసమితి, జిల్లాపరిషత్తులపదవ్యాన్ని నవరించేటప్పుడు, సమితి అధ్యక్షునిఎన్నిక ప్రత్యక్షంగా ఓటర్లద్వారా జరగాలని ప్రతిపాదించారు. దీన్ని ప్రజలంతే భయంకల ఇతర కాంగ్రెస్‌నాయకులు, పార్టీసభ్యులు పూర్తిగా వ్యతిరేకించారు. సమితి అధ్యక్షుని ఎన్నికకూడా, గ్రామపంచాయతీసభ్యులఎన్నిక, సర్పంచ్ ఎన్నిక జరిగినరోజుననే జరిపించాలన్న మంత్రి ప్రతిపాదననుకూడా పార్టీనభ్యులు త్రోసిరాజన్నారు. దీనివలితం ఏమిటంటే, ప్రతితాలూకాలోను సర్పంచ్‌లుగా ఎన్నికైన దురదృష్టవంతులకోసం రహస్యంగా వుంచబడిన స్థలాల్లో కాన్‌సెంట్రేషన్ క్యాంపుల నిర్వహణ. ఈ క్యాంపులలోవారికి అన్నిసౌకర్యాలు కలిగించబడుతున్నమాట నిజమే. కాని ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఎన్నికవలితం విదితమయిన మరుక్షణం సర్పంచ్‌లు మాయమైపోయిన సందర్భాలు చాలావున్నాయి. ఈ క్యాంపులనిర్వహణకై ఖర్చులు భరిస్తున్న వారిలో మంత్రులు, వారి అంతేవాసులు వున్నారనేదికూడా బహిరంగరహస్యమే.

తెలంగాణాలో రెవెన్యూమంత్రి రామకృష్ణారెడ్డి, ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగార్లమధ్య ప్రతిష్టాత్మకంగా పోటీలు జరుగుతున్నాయి. కులం, పెద్ద భూకా

—కొరవ 7వ పేజీలో



మాలల బరువుతో కాళ్ళకలు గుర్తుకు వచ్చినట్టున్న శాసనమండలి విజేత శ్రీ సిద్ధారెడ్డి వెంకటకృష్ణారెడ్డి (విజయానంతర సన్మాన చిత్రం.)

రాజుకు స్పృహ వస్తున్నది

నెలకుపైగా ప్రమాదకర స్థితిలో చండీమర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు పరిస్థితి శనివారంలో ఆశాజనకంగా పరిణమించింది. వారికి స్పృహవచ్చింది. కొద్ది వారాలలోనే వారు కోలుకోవచ్చు.

రాజుగారి మొదటిభార్య శ్రీమతి కనుంగజపతిగారుకూడా చండీమర్ ఆస్పత్రిలోవుంది వారికి సపర్యలు చేస్తున్నదట. రాజుగారి ఆరోగ్యంతో పాటు, పరిమధ్య అనురాగమూ పునరుద్ధరింప బడుతుందేమో!

విజయపురిలో 'నెహ్రూవిశ్వకళాపరిషత్తు' స్థాపన

ఆయనకు సముచితమైన స్మృతిచిహ్నం కాగలదు

మా హైదరాబాదు విలేఖరి

అంధ్రప్రదేశ్‌లో పండితజవహర్లాల్ నెహ్రూకు తగుస్మారకచిహ్నాన్ని నెలకొల్పే విషయమై అన్నిరాజకీయపక్షాల నాయకులతో సంప్రతించి ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రకటించడం ముదావహం. రాష్ట్రపతి రాధాకృష్ణన్ చెప్పినట్టు నవభారతం రూపంలో శాశ్వతమైన తపశ్చిహ్నాన్ని నెహ్రూగారే స్వయంగా నిర్మించుకున్నారు. ఐతే ఆయన అపారమైన నిర్వ్యాజమైన సేవలపట్ల మనకృతజ్ఞతల ప్రతిబింబమైన చిహ్నాలను, స్మారకములను నిర్మించడంమన విధి.

మనంకొత్తగా నిర్మించబోయే స్మారకచిహ్నం నెహ్రూగారి ప్రజ్ఞావిశేషాలనేకాక భవిష్యత్ భారతస్వరూపంగూర్చి ఆయన కన్నకలల్లో ఒకదాన్నయినా ప్రతిబింబించేట్టుగా ఉండాలి. ఇందుకు తగు ఆలోచన అవసరమే.

హైదరాబాదు సిటి కాంగ్రెసు మాధవపై పైనగరపాలక సంఘంవారు నగరంలో కేంద్రస్థలమైన ఆబిడ్ స్క్వేర్‌లోకాని మోజంజాహిరోడ్ సెంటర్‌లోకాని నెహ్రూగారి కంచువిగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయిస్తుంది. ఆబిడ్‌రోడ్, నగరంలో ప్రధానమైన రాజవీధి. ఈ రోడ్‌పైనే నెహ్రూగారి విగ్రహప్రతిష్ఠాపన జరగడం సముచితంగా ఉంటుంది.

విగ్రహ ప్రతిష్ఠాపన ఇక్కడేజరిగితే, దానికి ఎదురుగా, ఐదంతస్తుల జనరల్ పోస్టాఫీసు భవనంకూడా వచ్చేస్తుంది. ఈ రెండు నగరానికి కొత్తశోభను తెస్తాయనడంలో సందేహముండదు.

రాష్ట్రప్రభుత్వం నిర్మించబోయే స్మారకచిహ్నం గురించి పరపరకాల ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఇందులో ఒకటి నాగార్జునసాగర్‌కు నెహ్రూసాగర్ అని నామకరణం చేయాలని,పోచంపాడు ప్రాజెక్టుకు నెహ్రూగారిపేరు పెట్టాలని మరొక సూచన. ఈ రెండు ప్రాజెక్టుల పేర్లు మార్చినా మార్చకపోయినా ఇవి నెహ్రూగారి చిహ్నములై, ఆ ప్రాజెక్టుల సీమతో సాగ్యంపొందే రైతు కుటుంబాల కృతజ్ఞతలను ఆయన శాశ్వతంగా అందుకుంటూనే ఉంటారు. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను కారక ప్రజలకు నెహ్రూగారిచేత అంకితమిప్పిస్తున్న శిలా ఫలకాలు ఈ ప్రాజెక్టు కేంద్రాలలో ఈ నత్యాన్ని ఎల్లవేళలా దాటుతూ ఉంటాయి.

రాయలసీమ (తూర్పు) పట్టభద్రుల నియోజకవర్గము ఓటర్లకు

వై. సి. రంగారెడ్డి విజ్ఞప్తి



12-7-64 తేది జరుగనున్న శాసనమండలి గ్రాడ్యుయేట్ కొన్నిస్థానాల ఎన్నికలలో నెల్లూరు - చిత్తూరుజిల్లాల పట్టభద్రుల నియోజకవర్గమునుండి నేను పోటీచేయుచున్న విషయం తమకు తెలిసియున్నది. తమరు తమ మొదటి ఓటును నాకు యిచ్చి నా విజయమునకు తోడ్పడ ప్రార్థించుచున్నాను.

గూడూరు, 19-6-64. } భవదీయుడు, వై. సి. రంగారెడ్డి, బి.ఏ.

రాయలసీమ తూర్పు

(నెల్లూరు - చిత్తూరు జిల్లాలు)

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లకు

డి. శ్రీకృష్ణ, బి. ఏ., బి. ఎల్.

****** విజ్ఞప్తి ******

నేను శాసనమండలికి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గమునుండి పోటీచేయుచున్నాను. విజ్ఞానవంతులైన పట్టభద్రులు ఎదుర్కొనుచున్న సమస్యల పరిష్కారానికి శాసనమండలి ద్వారా ప్రజాసేవారంగంలో ప్రత్యక్షంగా పాల్గొనేందుకు తమ

మొదటి ఓటును

నాకివ్వవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

మీ సహకారాన్ని అభ్యర్థించు.

డి. శ్రీకృష్ణ.

నంద్యాల డి॥ము॥ కోర్టులో

O. S. 21 of 63. E. P. 53 of 64.

అత్తారు మహబూబి —వాది.

(1) గొండు వంశేశాబు
(2) ,, మదారువలి } —ప్రతివాద్దు

వాదికి, ప్రతివాదులు యివ్వవలసిన పై డిక్రీ బాకీకిగాను యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి యిమట 24-6-64 తేదిన పగలు 11 గంటనుండి యాలము చేయబడును.

షెడ్యూలు:- నంద్యాల గ్రామం మున్సిపల్ నె. 36-7 రు కొలం: [తూ] కంవకం సిటికాల్వ [ప] రోడ్డు [వు] నెలివాలియిల్లు [ద] మంక్కి వంశేశాబు కొలం. యీ లోవవున్న బొందినిబ్రాడుబారు కొలం. కొలంముందర బయలుచేవబెట్టుతోనహా.

—M. కృష్ణమూర్తి—వాదిఅర్యకేలు.

రాజమండ్రి నబార్డ్ సేట్ జడ్జికోర్టులో

S. C. No. 181 of 1963.

కందర్ప గోపాలంగారు —వాది

చదువుల కోదండరామయ్య —ప్రతివాది

పై నెంబరున వాదికి రావలసిన ప్రాంశరీనోటు బాకీకి దావాచేసియున్నారు. ప్రతివాది బోజసు నిమిత్తం 30-6-64 తేదికి వాయిదా అయియున్నది. కాబట్టి అందుకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదా రోజున ఖర్చునగాని, వకీలుద్వారాగాని పై కోర్టులో పగలు 10-30 గంటకు హాజరై మనవిచేసుకోవలయును.

—ఆర్. శేషావతారం - అడ్వకేటు.

మదనపల్లె అ॥డి॥ము॥ కోర్టులో

O. S. No. 540 of 1963.

బంకావురం లక్ష్మీనారాయణశెట్టి—వాది

(1) కరమల లక్షుమ్మ (2) కరమల నారాయణమ్మ (3) అ. చెంగమ్మ (4) అ. సావిత్రమ్మ (5) అ. నారాయణమ్మ (6) అ. కిష్టయ్య (7) అ. కిష్టమాచారి ... —ప్రతివాదులు.

— నో టీసు —

యా దావాలో పై కనిన 2 and 7 ప్రతివాదులకు Suit Notice కు గాను 2-7-64 తేదికి వాయిదావేయబడివున్నది. ఆ దినం పగలు 11 గంటకు 2 and 7 ప్రతివాదులు పై కోర్టుకు హాజరై వారల అప్పరు దాఖలు చేసుకోవలసినది. లేకున్న 2 and 7 ప్రతివాదుల పరోక్షములో ఈ దావా విచారణ జరుగును.

—ఆర్. సుబ్రహ్మణ్యాశాస్త్రి, వాది వకీలు.

నంద్యాల డి॥ము॥ కోర్టులో

O. S No. 92 of 1960.

E. P. No. 266 of 1963.

మల్లికార్జున రామలింగేశ్వరెడ్డి —వాది.

పెద్ది నరసింహులు వగైరా — ప్రతివాదులు.

యీ నెంబరు ప్రతివాదుల తాలూ యీ దిగువ కనిన షెడ్యూలుదాఖలా ఆస్తులను వాది బేముసకు కోరివుండగా పై కోర్టు వారు 12-8-64 తేదిన పగలు 10 గంటలు యీ లము చేయులాగున యిస్తిపోరు జారీ చేయించబడినది. సబాలుదార్లు పై తారీకున హాజరై సబాలుచెయ్యవచ్చునని తీర్పోదేసు మూలకముగా తెలుపబడినది.

— షెడ్యూలు —

కర్నూలు డిస్ట్రిక్ నంద్యాల సబ్ డివిజన్‌లో చేరిన తిమ్మాపురం గ్రామంలోని ఆస్తులు:-

(1) సర్వే నె. 288-4 రు యు 0-56 ట్టు శిస్తు రూ. 6-94 ఆ.

(2) సర్వే నె. 294A-1 రు పైకియు 0-98 శెంట్లు, శిస్తు రూ. 11-13 ఆ.

(3) సర్వే నె. 276-17 రు పైకియ 0-06 శెంట్లు, శిస్తు రూ. 0-75 ఆ.

—డి. శ్యామరావు, వాదివరం అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ క్రోధి జ్యేష్ఠ శుద్ధ దశమి
శుక్రవారం 19-6-1964

కైరాకు నిష్క్రమణ

యముడికి కివుడికిలాగా వెరువని స్వతంత్ర వంకల పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాకు కట్టకడకు రాజీనామాయిచ్చి పైదొంగదొవ తప్పలేదు. కైరాకు కాబట్టి అవమానాలను, అందోళనలను, అడుగడుగునవచ్చిన అడ్డంకులను లక్ష్యపెట్టకుండ, కరింది ముఖ్యమంత్రిత్వాన్ని అంటిపెట్టుకొని యింతకాలం వుండగలిగారుకాని, ఇంకొకరైతే ఏనాడో వుచ్చులు త్రెంచుకొని పోయి వుండేవారు.

హైకోర్టు విమర్శలకు, సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు, ప్రవాండోళనలకు, ప్రతిపక్షాల రచ్చలకు, స్వపక్షీయుల అనైక్యతకు లొంగని శ్రీ కైరాకు, ఈనాడు దాస్ కమిషన్ నివేదిక అధికారయుతంగా వెల్లడి కావడంతోనే రాజీనామా యిచ్చారంటే ఆశ్చర్యం కలుగుతున్నది. పరిస్థితుల ప్రభావం అనివార్యమయినందున కైరాకు ఈనాటికైనా బుద్ధిరాకపోతే లేకుంటే వదవిని వదలుకొనుటకు సిద్ధపడి వుండేవారుకారు.

శ్రీ కైరాకు అతి సమర్థుడైన, ధైర్యస్థైర్యాలు కల పరిపాలకుడు. తనకుముందు ఏ మంత్రివర్గ మొద్దినా మూన్నాళ్ళ ముచ్చటగావున్నదానిని, సుస్థిరమొనర్చి ఎనిమిదేళ్లు అవిచ్ఛిన్నంగా రాజ్యంచేసిన ఖ్యాతి శ్రీ కైరాకది. అసాధ్యమైన అకాలీల మకాండోళనను నిర్వీర్యమొనర్చి, ఆ పార్టీని ధిక్కారిస్తుంచేసి, పంజాబు సమైక్యతను కాపాడినకీర్తి శ్రీ కైరాకది. కమ్యూనిస్టు, స్వతంత్ర తదితర ప్రతిపక్షాలను ఎక్కిరానివ్వకుండా చేసిన ఘనత శ్రీ కైరాకది. పార్టీ అంతరంగిక పంచాయితీని తట్టుకొని నిలువగలిగిన స్థైర్యం శ్రీ కైరాకది. పంజాబును పరిశ్రమలతో, పంటలతో దేశంలో మొదటి రాష్ట్రంగా నిలిపిన గౌరవం శ్రీ కైరాకది. అన్నిటికిమించి నరిహద్దు సమర సందర్భంలో తన రాష్ట్రప్రజలను వుత్తేజపరచి ధన కనక వస్తు వాహనాలకు తోడు, వేలాది పిరులను దేశరక్షణకు సమర్పించిన అనుపమ త్యాగగాత శ్రీ కైరాకది. సరిహద్దు రాష్ట్రమైన పంజాబును దేశరక్షకు పెట్టనికోటగాచేసిన ఉక్కుమనిషి శ్రీ కైరాకు. ఇంతటి అసాధారణ ప్రజ్ఞానమన్వితుడైన ముఖ్యమంత్రులు అరుదు.

రాష్ట్రానికి, తద్వారా దేశానికి ఇంతటి సేవ చేసిన శ్రీ కైరాకులో కొన్ని అవాంఛనీయమైన అవలక్షణాలు తలెత్తాయి. నిరంకుశ ప్రకృతి వారిలో బోటు చేసుకున్నది. స్వార్థము, అశ్రితపక్షపాతము, బంధుప్రీతి, నిత్యపాలనలో శైర్యము వారి సహజలక్షణాలుగా అభివృద్ధి కాసాగినవి. అందువల్లనే వారిపాలన కంటకప్రాయంగా తయారైనదనే అలజడికి కారణమైనది.

వారిప్రతిష్ట ఇంతాపైకాకుండా దిగజారిపోయింది. బలహీనుడైనవ్యక్తి ఎవరైనా అయితే ఈపాటికెప్పుడో ఎగిరిపోయి వుండేవాడు. జయపట్ట ప్రతిపక్షమును ఎదుర్కొంటూ, పరిపాలనను సౌష్ఠవంగా నిర్వహించుకో గలిగినందువల్లనే శ్రీ కైరాకు ఇంతకాలం ముఖ్యమంత్రిగా నిల్వగలిగారు. కైరాలోని వ్యక్తిగత మైన అవలక్షణాలంటే, రాష్ట్రానికి

ఈ వారం విశేషాలు

శ్రీ నెహ్రూ నివాసం 'తీన్ మూర్తి' భవనం యిప్పుడొక సమస్యను సృష్టించింది. ఈ భవనాన్ని యివ్వడేం చేయాలనేది ఒకసమస్య అయికూర్చుంది. శ్రీమతి ఇందిరాగాంధీ యింకా ఆ భవనంలోనే వుండడం సబబుగాదని అడిటర్ జనరల్ తెల్పివున్నారు. నూతన ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు ఈ భవనంలోకి వెళ్లాలని అనుకోవడంలేదు. నెహ్రూ ఈ నివాసభవనాన్ని ఒక స్మారక మందిరంగా రూపొందించాలనే విషయమై చాలమంది మంత్రులు అంత సుముఖంగా లేరట.

శ్రీ నెహ్రూ స్మారకదిన్నాన్ని వెలకట్టేందుకు తగు యేర్పాట్లు చేసేందుకు శ్రీ కామరాజ్, శ్రీ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ, తదితర మంత్రులుకల్సి చర్చించారు. త్వరలోనే అన్నివర్గాలవారితో ఒక కమిటీని ఏర్పరచాలని నిర్ణయించబడింది.

వారు యివ్వగలికిని చటుకరమైనపాలనే శ్రీ నెహ్రూబాబి పెద్దలను ఆకర్షించగలిగింది. వ్యక్తిగతమైన లోపాల కారణంగా బలమైన ఒక పాలకుణ్ణి పోగొట్టుకొనుటకు వారు సుముఖులు కానందువల్ల కూడా ఇంతకాలం ముఖ్యమంత్రిగా వుండగలిగారు.

దాస్ కమిషన్ నివేదికాంశాలు వెల్లడిఅయిన పిమ్మట, కాంగ్రెస్ హైకమాండుచేత రాజీనామాయివ్వమని ఆదేశం పొందిన పిమ్మట, కాసు-తనకుమారుల ఇండ్లకు ఆస్తులకు పొలిస్ రక్షణ కల్పించుకున్న పిమ్మటకాకుండా, అంతకుముందే రాజీనామాయిచ్చివుంటే శ్రీ కైరాకు ఎంతో గౌరవంగావుండివుండేది. కానిఎంతవ్యతిరేకతవున్నా తన పదవిని అంటిపెట్టుకొని వుండుటకే వారు నిర్ణయించుకున్న దానివల్ల వచ్చిన చెడ్డ ముందు,వారు తన రాష్ట్రానికి, దేశానికిచేసిన మేలు-త్యాగము లెక్కలోకిరాకుండాపోయాయి.

కైరాకు రాజీనామావల్ల పంజాబులో వీర్యబడిన అలజడి, అందోళనలు సమసిపోవచ్చు. కాని శ్రీ నెహ్రూ మరణానంతరం కేంద్రంలో వచ్చిన మార్పు సమయంలోనే, పంజాబులోకూడా సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావలసిన సమస్య వుత్పన్నమవడం శోచనీయమే. కైరాకు వంటి వరిపాలనా దక్షుణ్ణికాక, ఋజువర్తనంకల వ్యక్తిని పంజాబు ముఖ్యమంత్రిగా నిర్ణయించవలసిన బాధ్యత కాంగ్రెస్ అగ్రనాయకులమీద వడినది. ఈ సందర్భంలో కేంద్రమంత్రివర్గంలో వున్న శ్రీ స్వర్ణసింగ్ పేరు వినబడుతున్నది. వారు దానికి అన్నివిధాల తగినవారుగా వుంటారు.

దాస్ కమిషన్ రిపోర్టు పూర్తిగా ప్రకటించబడినా, ప్రకటించబడకపోయినా కైరాకులో దోషాలున్నవని రుజుపై పోయినదికాబట్టి, ఆ విషయంలో అనవసర వివాదాలు అందోళనలు యిక వుదితంకాదు. దానివల్ల లాభమేమి వుండదు. అందువల్ల అనవసర సమయ మంతటితో పరిసమాప్తం కావడమే వాంఛనీయం.

ఇకముందైనా ముఖ్యమంత్రులు, మంత్రుల విషయంలో యిలాంటి అవినీతి ఆరోపణలు వచ్చినవుడు, దానిపై వెంటనే చర్య జరిగితే ఇంతటి రభసకు అవకాశముండదు; ప్రభుత్వాలు, సంస్థ యంత అవగాహితాపాలు కావలసిన అవసరముండదు. కాంగ్రెస్ హైకమాండు యిలాంటి విషయాలలో ఆదర్శప్రాయమైన సాంప్రదాయాలను సృష్టించుటకు గట్టికృషి చేయగలదని ఆశిస్తాము.

——



రాజీనామాచేసిన పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాకు

హైకోర్టు న్యాయమూర్తి ఇందుకు ఆక్షేపణ తెల్పి శుభవహారాన్ని వుల్ బెందిముందు పెట్టాలనడం; ఇట్టావుత్పన్నమైన వ్యవహారాన్ని పురస్కరించుకొని హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షేట్లందరూ న్యాయమూర్తివున్న కోర్టును బహిష్కరించడం; ఈ బహిష్కరణ 145రోజులపాటు కొనసాగిన అనంతరం సోమవారం న్యాయమూర్తిగారు ప్రభావణ చెప్పుకొన్నమీదట మళ్ళీ సామరస్యవాతావరణం వెలకొన్నది.

కొత్తగా 20 మంది కేంద్రడిప్యూటీ మంత్రులు నియామకమయ్యారు. వెనుకటి డిప్యూటీ మంత్రులలో శ్రీమతి కారకేశ్వరి సిన్హా, శ్రీ నాన్‌కర్‌లుతప్ప మిగిలిన వారంతా వున్నారు. అర్థికశాఖ డిప్యూటీ మంత్రిగావుండిన శ్రీమతి కారకేశ్వరి తనపై వచ్చిన ఆరోపణలను పరిశీలింది నిర్ణయించేంతవరకు తనను డిప్యూటీ మంత్రిగా నియమించవద్దని ప్రధానికి విజ్ఞప్తిచేసుకొనివుంది.

ఈ సందర్భంగా యిద్దరు క్యాబినెట్ మంత్రులు, అయిదుగురు స్టేట్ మంత్రుల శాఖలలో మార్పులు చేయబడ్డాయి.

క్యాబినెట్ మంత్రులలో వ్యాయశాఖ మంత్రి శ్రీ సేఖు సాంఘికప్రగతి, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్య నారాయణ సిన్హాకు కమ్యూనికేషన్లశాఖను అప్పగించారు.

——

Good Opportunity for Office Goers

V. R COLLEGE — NELLORE.

EVENING CLASSES 1964-65

P. U. C. Course of Study one year only.

Eventug Classes will be started in the first week of July '64, mainly for the benefit of those who are in service and those who for other reasons are unable to attend the College during the normal working hours. Admissions will be closed by 31st July 1964

DURATION OF COURSES:—

B. A., Class	4 years	Working Hours
Pre-University Course	1 year	6 p.m. to 9 p.m.

SUBJECTS:—

B. A., Class;

Part-I (a) English
(b) Sanskrit, Hindi, Urudu and Telugu.
(c) General Education.

Part-II Economics (Main), Politics and History as additionals.

Pre-University Course:

Part-I (a) English.
(b) Sanskrit, Hindi, Urudu and Telugu.

Part-II (a) A prescribed work on Human Achievement.
(b) Biological Sciences, Economics and World History.

Supplementary students of the P. U. C. will also be admitted.

(For details see Prospectus.)

—R. Subba Reddy,
Principal.



తన అమెరికా పర్యటన సందర్భంలో పిట్స్‌బర్గ్ విచ్చేసిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గౌరవార్థం డాక్టరు పెరమారెడ్డి జయరామరెడ్డి (గూడూరువాసి) విందుజేసారు. చిత్రంలో నాగేశ్వరరావుకు ఎడమవైపున వున్నవారు శ్రీ జయరామరెడ్డి.



★ ఆరని ఆగ్నేయాసియా కుంపటి
★ జాత్యహంకారుల విపరీతపుబుద్ధి!
★ నాజర్‌ను సాధించడం న్యాయమా?
★ టిటో క్రుష్చేవ్ ఏమిమాట్లాడుకున్నారు?

ఆగ్నేయాసియాలో కుంపటి పోయేదెన్నటికి? ఈ సమస్యను చర్చించడానికి అమెరికా అధ్యక్షుని ప్రతినిధి – ఫ్రెంచి నియంత కలసినారు. మునుపు అమెరికా-ఫ్రాన్సు సీమలకు తీవ్రమైన అభిప్రాయ భేదాలుండినవి. ఈ ప్రాంతంలో తాటస్థ్యం వుంటే బాగుండునని ఫ్రెంచి నియంత సూచించెను. మిలిటరీచర్య ద్వారానే అల్లరి మూకను దారికితెచ్చి శాంతిని స్థాపనచేయవలెనని అమెరికా అభిప్రాయ పడింది. కాని, ఇటీవల అటు లావోస్‌లోనూ, ఇటు దక్షిణ వియత్‌నాంలోనూ పరిస్థితి విషమించేసరికి, ఉభయులకు మళ్ళీ కలుసుకుని మాట్లాడుకోవలెనని అనిపించింది.

ఆ చర్చ పర్యవసానంగా, పూర్వపు అభిప్రాయాల మార్పు ప్రసక్తి లేకుండా, ఈవిధంగా నిర్ణయం తేలింది. దక్షిణవియత్‌నాం సమస్య ముఖ్యమైనది – లావోస్, కంబోడియా సమస్యలు అందులోనుంచి వచ్చినవి. కావున, ప్రస్తుతానికి ద. వియత్‌నాం రాజ్యాన్ని అన్నివిధాలా అమెరికా బలపరచడం మంచిది.

ఇలాగా, ఆలోచనాపరులైన అమెరికన్లు ఈ సమస్యనుగూర్చి తర్కించారు. అందులో ప్రాజ్ఞులైన కొందరి అభిప్రాయమేమంటే:

"రష్యా, అమెరికా, ఫ్రాన్సు, ఆంగ్లసీమ, ఎర్రచైనా కలిసి గ్యారంటీచేసే ఒప్పందం ప్రకారం మాజీ ఇండో చైనా ప్రాంతంలో, తాటస్థ్యం వహిస్తూ, ఆయా రాజ్యాలు వ్యవహరిస్తూ వుండవచ్చును."

అట్టి ఒప్పందం కుదిరితే ఉత్తర వియత్‌నాం కమ్యూనిజం మానకున్నా టిటోసీమవలె వుండవచ్చునని ఈ ప్రతిపాదనచేసేవారు ఆశిస్తున్నారు.

* * *


దక్షిణాఫ్రికా జాత్యహంకారులకు వివరీతపు బుద్ధిపుట్టింది. తమ పిచ్చి వ్యవహారాన్ని సవాల్‌చేసిన వారిని చెరబట్టి, ఏవేవో ఆరోపణముచేసి, కోర్టులకీడ్చినారు. ఒక కేసులో 14 మందికి మరణదండన విధించినారు. మిగిలినవారికి జైలు శిక్షలు పెద్దవి పడగలవు.

జూన్ 9వ జరాన భద్రతా మండలిలో ఆ దండనలను రద్దుచేసి, ఖైదీలనందరినీ విడిపించి, కేసులు తీసివేయవలెనని ద. ఆఫ్రికాను ఆదేశించారు. అన్ని రాజ్యాలు తమ పలుకుబడిని ఉపయోగించి ద. ఆఫ్రికాపై ఒత్తిడి తేవలెననికూడా అన్నారు. ఆఫ్రికా రాజ్యాలు ఈ తీర్మానాన్ని పట్టుబట్టి నెగ్గించినవి. కాని బ్రిటన్,అమెరికాలు తీర్మానానికి అనుకూలం–వ్యతిరేకం ఏదీ చేయక వోటింగులో పాల్గొనలేదు.

కోర్టులో కేసున్నపుడు, ఆ జోలికి పోరాదని పూనుకున్నట్లు ఆ సీమలు తమ

—కొరవ 11-వ పేజీలో

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్



మాతనోళ్ళూహానికి, మరులు గొలుపు పరిమళానికి, వేలాదిసినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్క్ పౌడరుడీలక్స్‌ను ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్స్, 35, కెమెన్స్‌రోడ్డు - వరసవాకం - మద్రాసు-7.

స్టాకిస్టు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు.

నెహ్రూమార్గమంటే ఏమిటి?
ఇందిర ప్రియదర్శిని–అర్థవంతమైన పేరు!

నెహ్రూ మార్గమంటే ఏమిటది? సోషలిజమును అంగీకరించేవారికీ, దానిని సవాల్‌చేసేవారికీ ఈ మార్గం సమ్మతమైన కారణం ఏమిటిది? బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు (బహుశః కాబోవు బ్రిటిష్ ప్రధానమంత్రి) ఆ కారణాన్ని వివరించాడు: "సామ్రాజ్యవాద లేక కమ్యూనిస్టు పంథాను త్రోసిపుచ్చి, ప్రజాస్వామిక మార్గాన్ని నెహ్రూ అవలంబించాడు. ఇది ఆయన సాధించిన ఘనకార్యం. యింకా దాదాపు 20 దేశాలకు ఇది వెలుగుబాటగా రూపొందినది–" (నెహ్రూ స్మారక సమావేశంలో, జూన్ 8 న లండన్ ఆల్‌బర్ట్‌హాల్ సభలో).

ప్రజాస్వామిక మార్గంలో సోషలిజాన్ని సాధించడంకంటె ఉత్తమమైన పంథాను సోషలిజమంటే గిట్టనివారు వాంఛింపజాలరు. తమ యిష్టంవచ్చినట్లు వారు సోషలిజమును దుయ్యబట్టవచ్చును. ఆ తాకిడికి నిల్చి, సోషలిజం ముందుకుపోతుంది. అందువలన విప్లవ – విధ్వంసక శక్తులవేవి పుట్టడానికి వీలుండదు. విప్లవం కాస్త నెమ్మదిగా ఫలిస్తుంది. అశోక మెహతా అన్నట్లు సంఘర్షణలేని విప్లవమది. దీనినే సమ్మతి వలన కలిగే విప్లవమనవచ్చును. (Revolution without rupture లేక Revolution without consent).

ఐతే, ఏ కమ్యూనిస్టు పంథాను నెహ్రూ విసర్జించాడో ఆ పంథావారేమంటున్నారు?

వారం...వారం...
దేశద్రిమ్మరి

ఆ పంథాలోని రష్యా విభాగం పెద్దది. ఇంగితజ్ఞానంగలది. లోచూపుగలది. సామ్యతరంగా దినే దినే మారిపోవడానికి సిద్ధపడుతున్నది. ఆ విభాగంలో ఒక ముఖ్యుడైన సోవియట్ రష్యా ప్రథమ ఉపప్రధాని కోసిగిన్ (క్రుష్చేవ్‌వారి) మాస్కోలో జూన్ 8 న జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో నెహ్రూ మార్గంపై గావించిన వ్యాఖ్యానం గమనించదగినది:

"మనం సోషలిజాన్ని అర్థంచేసుకున్నట్లు నెహ్రూ అర్థంచేసుకోవడం లేదు. అయినప్పటికీ, భారతదేశ భవిష్యత్తు సోషలిజంలోనే గొప్పది కాలదని ఆయన విశ్వసించినాడు. అంతేగాక కాపిటలిస్టు పద్ధతి కంటె సోషలిస్టు అవకాశాలు ఎంతో అధిక్యాన్ని కలిగివున్నవనీ, ఈ అవకాశాలకు అపజయం లేదనీ ఆయన గట్టిగా 'నమ్మినాడు"

అటువంటప్పుడు అశోకమెహతా పిలుపునందుకుని, మేల్కొల్పును ఇవరకే పొందిన కమ్యూనిస్టులు అశోకీయ సోషలిస్టులతోబాటువచ్చి కాంగ్రెస్‌లో ఎందుకు చేరకూడదు? అనేకమంది తమ జీవితాలను ధారపోసి కమ్యూనిస్టుద్యమాన్ని పెంచి, పోషించి, కడకు విసిగి–వేసారి, హతాశులై అంకోశమార్గం గనక అజ్ఞాతవాసం చేస్తున్నారు. అట్టివారి చింతకంటె మించి తరుణం రాదు.

ఇక సంయుక్త సోషలిస్టుపార్టీవారుకాని, రష్యా విభాగపు భారతకమ్యూనిస్టుపార్టీగాని రద్దయిపోయి, ఆ పార్టీల సభ్యులు కాంగ్రెస్ మహాసంస్థలో చేరడం సాధ్యం కాదు. కాంగ్రెస్ సోషలిజానికి కాస్త పదును పెట్టడానికి అవి ఉపకరిస్తూ, కాలక్రమేపి కరిగిపోగలవు.

ఎర్రచైనా విభాగపు కమ్యూనిస్టుపార్టీ రష్యా విభాగంతో రాజీకి రావడం కల్ల. తమ, తమ నాయకులకు His master's voice (పైవారి పలుకులను అశేష ప్రజానీకానికి అందించే సాధనాలుగా) పలికప్పనిచేయడం పిచ్చిది.

* * *

స్వతంత్రపార్టీ ఏమంటుంది? ఒక 'యుగాంతం' అనే నెహ్రూ స్మారక ప్రసంగంలో బెంగుళూరులో మసానీ వ్యాఖ్యానించి, జోశ్యం చెప్పినాడు. వ్యాఖ్య: "నెహ్రూ ఉత్తమ ప్రజాస్వామికవాది. కాని, కమ్యూనిస్టు ప్రపంచపు ఆర్థిక విధానాలను అవలంబించడంతో, దానికి దీనికి పొసగలేదు." ఇక జోశ్యంవినండి: "ఇతర దేశాల వ్యవహారాలలో అధికంగా జోక్యం చేసుకోవడంమాని, స్వదేశ వ్యవహారాలను దక్క పెట్టుకోవడం ఎక్కువగా జరుగుతుంది. కేంద్రంయొక్క సర్వాధికారం చాలవరకు తగ్గుముఖంపట్టగలదు. రాష్ట్రాలకు మరింత స్వేచ్ఛలభిస్తుంది."



స్వతంత్ర ప్రచారం కాంగ్రెసోషలిజాన్ని నిర్విరామంగా వుండనిస్తుంది. సోషలిజం మనకెటూతప్పదు గనక దానిలోనితప్పులెంచేవారు కొందరున్నందువల్ల దేశానికి క్షేమమేచేకూరగలదు.

* * *

నెహ్రూ తర్వాత ప్రభుత్వం దేశీయులను బాధించేసమస్యలపై శ్రద్ధనుఅధికంగా చూపుతున్నది. ధరలు, విద్య, మందులు–ఈమూటిల్లోనూ సంస్కరణలు రానున్నవి. ధరలవిషయం సాకల్యంగా చర్చించారు. కడకు ఈవిధంగా చేస్తామనుకున్నారు.

1) ధాన్యాదులను దాచినవారిపై కఠిన చర్యలుతీసుకోవలెను. స్టాకులను జప్తిచేయవచ్చును. 2) పండించినవారికి సరసమైన ధరయిచ్చి, ధాన్యాదులను సేకరించవలెను. అప్పుడేసేకరణ అధికంగా అవుతుంది. 3) స్టాక్‌లో ధాన్యాదులుండవలెను.గిడ్డంగులను పెరడ్‌బంద్ చేయవలెను. 4) ప్రథమంలో ముఖ్యమైన స్థావరములందు టోకు వ్యాపారంలోకి ప్రభుత్వందిగవలెను. 5) అత్యధికంగావుంటే కొన్నితావులలోగల కొనుగోలుశక్తివలన సామాన్య జనానికి బజారులో అవకాశంలేకుండా వుండిగలందులకై, అట్టిశక్తిని ద్రవ్యపూర్వకంగా లేక విధింపులద్వారా లాగివేయవలెను. 6) లెక్కకురాని ద్రవ్యం ధాన్యాదుల వ్యాపారంలో చలామణియై బాధిస్తున్నది. దానిని గమనించి, పిరుసుకు కనిపెట్టవలెను. 7) ఉత్పత్తికి సంబంధించని ఖర్చును ప్రభుత్వం తగ్గించవలెను; కాని, దానివల్ల నిరుద్యోగ సమస్య ఉత్పన్నం కారాదు. 8) ప్రభుత్వ వ్యయంలో ఇకమీద పొదుపురావలెను. 9) విద్యాన్ని మరికొంత దిగుమతి చేసుకుని, నిల్వవుంచుకునే మార్గాన్ని వెతకవలెను. ఇది తాత్కాలికమైన ప్రయోగ

—కొరవ 11 వ పేజీలో

నెల్లూరు సబ్ కోర్టులో

E P. No. 87 of 1961. S. C. No. 18 of 1961.

Sait Jawanmal Gunesmal & Co., by its Managing Partner Jawanmal —Decree Holder.
Ravi Balakrishnama Naidu —J. Debtor.

— యాలము ప్రకటన —

యీ నెంబరు వాది, యీ ప్రతివాదిమీద పొందియుండే పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు యీ నెంబరు ప్రతివాది తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 29-6-64 తేదీకి వేలమువకు తెచ్చియున్నారు. గాన పాటలు పెట్టదలచుకొన్నవారు ఆ రోజు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

— ఆస్తి షెడ్యూలు —

నెల్లూరు రి. డి. జిల్లాకా, గూడూరు తాలూకా, వెంకటగిరి సబ్ రిజిష్టరులో చేరిన యాతవరము గ్రామములో మెట్టభూములు:-

(1) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 6/1 రు, యె 3—86 సెంట్లు, శిస్తు రూ. 2—39 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 2000/- లు.
(2) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 7/1 రు, యె 1—89 సెంట్లు, శిస్తు రూ. 1—17 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 1000/- లు.
(3) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 8/1 రు, యె 0—94 సెంట్లు, శిస్తు రూ. 0—58 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 500/- లు.
(4) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 8/5 రు, యె 0—96 సెంట్లు, శిస్తు రూ. 0—60 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 500/- లు.
(5) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 9/6 రు, యె 1—38 సెంట్లు, శిస్తు రూ. 1—38 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 1300/- లు.
(6) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 10/4 రు, యె 1—08 సెంట్లు, శిస్తు రూ. 0—68 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 500/- లు.
(7) నెం. 48 రు పట్టా, మెట్ట సర్వే నెం. 26/2 రు, యె 1—06 సెంట్లు, శిస్తు రూ. 0—66 లు. సర్కారుపాట కిమ్మతు రూ. 500/- లు.

—కుల్లు:- యె 11—11 సెంట్లు.

షరా:- ఐటమ్సు 3, 4, 5, 6, 7, 2, 1 వరుసగా యాలము వేయబడును.

—C. SREERAMA MURTHI,
Decree Holder Advocate.

విజయవాడ అగ్నిప్రజ్వాలనం

పోలీసులు అసలు విషయాలను ఎందుకు దాచింది?

ఒక జిల్లాజడ్జి ద్వారా విచారణ జరిపిస్తే ముందు శ్రద్ధవహించ వలసిన కొన్ని సత్యాలు వెల్లడవుతాయి

విజయవాడ అగ్నిప్రమాదం - కాదు, అగ్ని ప్రజ్వాలనం-వలన కలిగిన దారుణమైన పరిస్థితి, ఆ ప్రజ్వాలనానికి పూర్వం, ఆ తరువాతి స్థితి శాంతిభద్రతలు కాంక్షించే వారందరికీ తీవ్రమైన మనస్తాపాన్ని కలిగించక మానదు.

కృష్ణలంకలో మంటలు చెలరేగిన గంటలోనే ఆ అగ్ని వ్యాపకంవల్ల సంభవిస్తున్న నష్టం, ప్రజల కడగండ్లు, నగరంలో భీతావహ పరిస్థితి గురించి, రాష్ట్ర రాజధానికి కబురందింది. ఆ కబురులో అతిశయోక్తులు చాలావున్నాయని మొట్టమొదట అది విన్నవారిలో కలిగిన అభిప్రాయం. డాక్టర్ టి.వి.యస్. చలపతిరావుగారు ట్రంక్‌ఫోన్ చేసినతరువాతకూడా ఆ అతిశయోక్తి అన్నభావం ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారినుంచి తొలగలేదు. పైగా, డాక్టర్‌గారి సహాయ కోరిక కారణంగా ఆభావం ఇంకా బలపడింది.

పోలీసుల వైఖరి ఇంకా విచిత్రంగావుంది. కమ్యూనిస్టుల్లో యేర్పడిన చీలికల ఫలితంగానే ఈ విధ్వంసకమైనచర్య జరిగిందని పదేపదే వార్తలు వస్తుంటే, అవ్వే అవేంకాదండి, ప్రమాదవశాత్తు అగ్ని అంటుకొని పూరిగుడిసెలు ఓ వెయ్యిదాకా దగ్ధమైపోయాయి. దీనికి గురియైన వారికి తగు సహాయం స్థానికాధికార్లు చేస్తున్నారని పోలీసు అధికార్లు, చివరికి ఐ. జి. పి. సంజీవరావ్‌గారుకూడా ఆరాత్రి 10 గంటలకు (అగ్ని అంటుకున్నది ఆరోజు ఉదయం) ఈ విలేఖరి ఫోన్ చేయగా చెప్పారు. ఉభయ వర్గాలకు చెందిన కమ్యూనిస్టు నాయకులూ అదే చెప్పారు.

చిత్రమేమిటంటే, విజయవాడ పట్టణ కమ్యూనిస్టులు, పోటీ సంఘాలకు చెందినవారు ఉభయులూ పరస్పరం దూషించుకుంటూ, కలిగిన ప్రమాదానికి బాధ్యత ఎదుటివర్గానిదేనని కరపత్రాలతో సహా బహిరంగంగా ఆరోపించుకుంటూవుంటే, కమ్యూనిస్టు ముఠాలకుకాని, వారి వైరాలకుకాని దానితో ఎలాంటి సంబంధం లేదని, స్థానిక పోలీసులు "విచారణ" చేసిన తరువాత ప్రకటించారు.

కృష్ణలంకలోను, కార్మికవర్గాలువున్న కాస్మిష్టుపేట మొదలైన ప్రాంతాలలోను నిప్పంటుకొనడానికిపూర్వం, తరువాత కూడా రాజకీయమైన కారణాలపైనే ఇలాంటి విపత్తు ఏదో జరుగుతుందని ప్రజలు హడలిపోయారు. కాస్మిష్టుపేటలో అయితే నిప్పంటిస్తామన్న హెచ్చరికలు అందడం, దానిపైన ఎన్నో కుటుంబాలవారు తమ సామానులను ఇతర ప్రాంతాలకు తరలించుకోవడంకూడా జరిగింది. మూడవ రోజున మళ్లీ అగ్నిప్రజ్వాలనం జరగడం, నగరంలో ప్రజలందరూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవడం, పరిస్థితి శృతిమించి రాగాన పడుతున్న వైనంచూసి

మా హైదరాబాదు విలేఖరి

ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి విజయవాడకు హుటాహుటీగాపరిగెత్తడంజరిగింది. సెలవుమీద వెళ్తున్న ఐ. జి. పి. సంజీవరావ్‌ను, సెలవు రద్దుచేసి వాపసు రప్పించారు. కొత్తగా విచారణ చేయాలని ఆజ్ఞాపించారు. పోలీసు బందోబస్తు చర్యలు, ప్రజలలో భీతావహం తొలగించడానికి, ఇలాంటి దుశ్చర్యలు మళ్ళీ జరగకుండా కావలాలు పెట్టించారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇది ప్రమాదవశాత్తు సంభవించిన దుస్సంఘటనకాదు. ఉద్దేశపూర్వకంగా చేసిన గృహదహన కార్యక్రమమని ఆయన స్పష్టంగా ప్రకటించారు.

ఈ సందర్భంలో గమనించవలసిన అంశాలు రెండువున్నాయి. ఒకటి: అసలు కమ్యూనిస్టులలో యేర్పడిన చీలికలు చిలికి చిలికి గాలివానఅయినట్లు, హింసాకాండకు వినాశకరమైన కార్యకలాపాలకు దారితీస్తున్నాయి. రాజకీయకార్యకర్తలలో రాజకీయమైన వైరాల కారణంగా సాధారణ కూలీ నాలీ చేసుకునేజనం కష్టనష్టాలకు గురి అవుతున్నారు. ఈ ధోరణిని అరికట్టకపోతే కమ్యూనిస్టు పలుకుబడిక్రిందిగల కొన్నిపట్టణాలలో, గ్రామాలలో శాంతిభద్రతలు లోపించి అరాచకస్థితి ఏర్పడుతుంది.

కమ్యూనిస్టులకు కమ్యూనిస్టు వ్యతిరేకులపైనకంటే, మాజీకమ్యూనిస్టులపైన, విభేదాలకారణంగా విడిపోయిన (రెనిగేడ్స్) కమ్యూనిస్టుకార్యకర్తలపై విద్వేషం, విరోధం హెచ్చు. అలాంటివారిని రూపుమాపాలనే వారియుద్దేశం. అదృష్టవశాత్తు మనదేశంలో కమ్యూనిస్టుల అండనవున్న ప్రజలసంఖ్య అల్పమైనదేకనుక, విభేదాలంటూవుంటే శాంతియుతంగా తేల్చుకొనడమే ఈదేశం ఆచారం. ప్రజాభిప్రాయంకూడా అదేనని ప్రజలు, సమాజంలోని విజ్ఞులైనవారూ కమ్యూనిస్టుకార్యకర్తలకు, నాయకులకు నచ్చచెప్పాలి.

ఇక రెండవవిషయం: కొన్నాళ్లుగా కృష్ణలంకలో ప్రజలు విపత్తుయేదో సంభవిస్తుందనేభయంతో హడలిపోతూ అందోళనచెందుతూవుంటే పోలీసులు, స్పెషల్ బ్రాంచివారు ఏంచేస్తున్నారు? నిప్పంటుకొక (అంటించబడక) పూర్వమే కమ్యూనిస్టులలో ఒకవర్గంవారు, పోలీసుస్టేషనులో ఫిర్యాదులుచేసినతర్వాతనైనా, ప్రజల ప్రాణాలను, ఆస్తులను పరిరక్షించవలసిన బాధ్యతకలవారు తీసుకున్న ముందుజాగ్రత్తలుఏమిటి? దుస్సంఘటనజరిగిన రెండు రోజులకుకూడా తమ పైఅధికారులకు కనీసం ప్రజల్లోవున్న భీతినిగురించికాని, అనుమానాలగురించికాని తెలియజేయక "మామూలు అగ్నిప్రమాదమేలే" నని ప్రభుత్వాన్ని మభ్యపెట్టవలసివచ్చిన అవసరం స్థానిక పోలీసుఉద్యోగులకు ఏం వచ్చింది? దీనికిబాధ్యులెవరు? ఈ వుదంతమంతా జరిగిన పద్ధతి పరిశీలించిన ప్రతివారికి ఒక్క విజయవాడ పోలీసులకు మినహా- ఇందులో కుంభకోణంయేదో వుందని సహజంగాతోచింది.

విజయవాడ పోలీసులు మందబుద్ధులైనా అవుండాలి. లేదా బుద్ధిపూర్వకంగానే అసలు విషయాలను వారు దాచివుండాలి. కమ్యూనిస్టులేకదా వారిలోవారు తన్నుకుంటే మనసొమ్ము ఏంపోయింది? ప్రభుత్వం కూడా పట్టించుకోదు అన్నభావం వారిలో కలిగివుండాలి. వారిలో యిలాంటిభావం కలగడానికి సంకుచితదృష్టిగల స్థానిక కాంగ్రెసువాదులప్రభావంకూడా వారిపైన కొంతైనా వుండవచ్చును.

సంజీవయ్య గారిపైన ఆంధ్ర ప్రభుత్వానికి అపారమైన విశ్వాసం. ఎన్ని ప్రభుత్వాలైనా మారుతున్నాయికాని ఆయనకు స్థానచలనం సంభవించడంలేదు. ఆయనపై కాంగ్రెసుమంత్రులకు యింత విశ్వాసం, భక్తితోసమానమైన గౌరవం కలగడానికి కారణం కాంగ్రెసు నాయకులకు, అందులో అధికారంలోవున్న ముఠాకు రాజకీయంగా తను తోడ్పడడమే గాక, తనక్రిందిఉద్యోగులను రాష్ట్రమంతా వుపయోగపడేట్టుచేయడమే కారణమంటే అతిశయోక్తికాదు. శక్తిసామర్థ్యాలు, స్వతంత్రాలోచన, శీలంకల వుద్యోగులుకొందరు కేంద్రప్రభుత్వంలోకి ఆయన పెత్తనం సహించలేక వెళ్ళిపోయారు. అలా వెళ్లలేనివారిని ఏ మారుమూల జిల్లాలకో

—కొరవ 8-వ పేజీలో

SAVE A COIN TO-DAY

IT WILL SAVE YOU TO-MORROW

Open a Savings Bank Account

in

THE CORPORATION BANK

It earns 3% interest.

THE CANARA BANKING

CORPORATION LTD.

Regd. office: UDIPI. Admn. office: MANGALORE.



7 తేదీ నెల్లూరు క్రైస్ట్ చర్చి ముందు పండిట్జీ అస్థికల పాత్రకు పుష్పాంజలి సమర్పిస్తున్న శ్రీమతులు దమయంతీదేవి, బాలాజా వసుంధర, సైదా షకీలమ్మ గార్లు

రచయితగా శ్రీ నెహ్రూ



నెహ్రూగారిని నేను చూడనేలేదు. ఆయనంటే అంధభక్తి నాకెప్పుడూలేదు. అట్లని లోహియాగారిలాగ ద్వేషమూ లేదు. నెహ్రూగారి రాజకీయదక్షత, నాయకత్వలక్షణాలు- వీటినిగురించి యింతవరకూ కూడా వేలాదిమంది వేనోళ్ల మాట్లాడినారు. అయితే రచయితగా నెహ్రూగారికేస్థానమున్నదనేవిషయాన్ని ఈనాటికైనా మనలో చాలామంది గుర్తించవలసినంతగా గుర్తించలేదంటే, సవిమర్శకంగా విలువకట్టలేదంటే; రచయితలపట్ల, రచనలపట్ల మనసమాజంలో యెలాటి దౌర్భాగ్యమైన భావాలున్నాయో గోచరమవుతుంది. నా దృష్టిలో నెహ్రూ ఒక రచయితగానే నాకు మరీ ఇష్టుడు, ఆరాధ్యుడు.

నెహ్రూ ప్రధానంగా సాహిత్యవేత్త కాకపోవచ్చు. 'ప్రొఫెషనల్'గా రచయితకాకపోవచ్చు. కాని ఆయన కేవలం రాజకీయ నాయకుడుమాత్రమేకాదు; గొప్ప రచయితగా, మేధావిగా, విజ్ఞానిగా, పుస్తకాలు పఠించే సంస్కృతిపరుడుగా ఆయనకు ప్రముఖమైన స్థానముంది. ఎడతెరిపిలేని రాజకీయాలంపటాల్లోంచి కాస్త - యేకాస్త విశ్రాంతి దొరికినప్పుడల్లా పుస్తకాలు చదువుతూ కాలంగడిపేవారు, పుస్తకాలు చదువుతూ విజ్ఞానాన్ని పెంచుకునేవారు. విదేశాల ప్రయాణం పెట్టుకొన్నప్పుడూ, దేశంలో దూరప్రయాణాలు చేస్తున్నప్పుడూ చదువుకోడానికి పెట్టెనిండా పుస్తకాలు పెట్టుకునేవారు- "ఇన్ని చదువగలుగుతానా" అనే నిట్టూర్పువిడుస్తూనే.!

మొట్టమొదటిసారిగా కామన్వెల్తు కాన్ఫరెన్సుకు లండన్ వెళ్ళినపుడు, లండన్‌లో పుస్తకాలషాపులు చూసేందుకని మూడు గంటలు కేటాయించుకున్నారు. అక్కడి వాళ్ళకు ఆశ్చర్యంగొల్పేటంతగా లండన్‌లోని పెద్దపెద్ద పుస్తకాలషాపులన్నీ తిరిగారు. ఒకషాపులో అంతాతిరిగి ఆస్కార్ వైల్డు, బెర్నార్డ్‌షా పుస్తకాలుకొని పట్టుకెళుతుంటే, అక్కడివాళ్ళు నోరుతెరచుకొని చూశారు. పుస్తకాలంటే అంతప్రేమ, అభిమానం, అభిరుచీ ఆయనకు; కొన్ని పుస్తకములైనాచదివే ఓపికా, విశ్రాంతీ లేకపోయినా. విశ్వవిద్యాలయాల్లో ఆయన చదివింది సైన్సు, న్యాయశాస్త్రాలైనా, జైలులో సర్వమూ చదివారు, ప్రపంచ చరిత్ర గ్రంథాలన్నీ తిరగేశారు; తిరగేయడమేకాదు, ఆపారమైన చారిత్రకదృక్పథాన్ని, అనేకవిషయాలపైన ఒక సమ్యగవగాహనమూ ఏర్పరచుకున్నారు. అంతేకాదు-బెర్ట్రాండ్ రస్సెల్, ఐన్‌స్టీన్ మొదలైన ప్రపంచప్రసిద్ధ భావుకులతో పరిచయం, స్నేహం, వారితోజరిపిన లేఖావళి- ఇవన్నీ ఆయనజీవితాన్ని తేజోమయంచేశాయి.

ఒకసారి పత్రికావిలేఖరులగోష్ఠిలో మార్క్సిజం ప్రసక్తివచ్చినపుడు, ప్రెస్ వాళ్లనడిగారు నెహ్రూ- "మీలో ఎవరైనా మార్క్సు 'దాస్ క్యాపిటల్' చదివారా"

—కొరవ 8-వ పేజీలో

హిమగిరితైలం

యెండవేడిమిని తగ్గించగల శక్తిగలది. మెదడు, నేత్రములకు, చలువనిచ్చి కేశములను పెంపొందించవేయును.


కన్నడ, కేరళ, తమిళ, ఆంధ్రదేశములలో ఆసేతు పంచదశ్రము లగా ప్రఖ్యాతి బడసినది.

అన్నిషాపులలోనుదొరకును

RATAN MISRI DEPOT,

Mallikarjunappa St., Avenue Road Cross, BANGALORE-2.





పల్లెలు

* పండిట్జీ అస్తమయానికి పల్లెప్రజల విచారం; ఆత్మశాంతికై ప్రార్థనలు
* స్వచ్ఛంద మద్యనిషేధానికి నార్తు రాజుపాళెం గ్రామస్తుల పూనిక
* బొట్లగూడూరు దేవస్థానం దుస్థితి

సానుభూతి సభలు

కలికవాయి చిట్టగుంట శ్రీరామ గ్రంథాలయం ఆధ్వర్యాన జవహర్లాల్ నెహ్రూ ఆత్మశాంతికై 15 తేదీ సభ జరిగింది. శ్రీ మైనంపాటి హనుమంతరావు రామనామస్మరణ గావించారు. శ్రీ హనుమంతరావు, శ్రీ తెలి దేవులపల్లి రామకృష్ణయ్య ప్రభృతులు ఉపన్యసించారు.

, , ,

కనిగిరి వర్తకసంఘంవారు ప్రియతమ నాయకుడు జవహర్లాల్ ఆకస్మికమృతికి సంతాప సూచకంగా 8 తేదీ దుకాణాలు మూసివేసి, సాయంకాలం కన్యకాపరమేశ్వరి దేవస్థానంవద్ద సభ జరిపారు. శ్రీయుతులు వై. నంగయ్య, వాకిచర్ల రామకృష్ణయ్య, గోనుగుంట రంగనాయకులు, విశ్వనాధుని సుబ్బరావు ఉపన్యసించారు.

, , ,

కొనకొండ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యాన 8 తేదీ పెద్దవుత్సవము, గావ్యసానుభూతి సభ, వెయ్యిమందికి అన్నదానము జరిగాయి. పౌరులు, రైల్వేకార్మికులు వేల సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ ఖాజీ నయ్యద్ హయతేసాబా దరిసాహెబ్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు నయ్యద్ మ సూ మి యా, రహింభాషా, పి. గురుస్వామి. ఎం. జోనప్ ప్రభృతులు నిరుపమానమైన పండిట్జీ సేవాత్యాగాలనుగూర్చి ఉపన్యసించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సులేమాన్ సాహెబు వందన సమర్పణంతో, సానుతాప తీర్మానంతో సభముగిసింది.

, , ,

కోవూరు ప్రాథమికోపాధ్యాయసంఘం వారు కార్యదర్శి శ్రీ వి. వి. కృష్ణమూర్తి అధ్వర్యంలో నెహ్రూమృతికి సానుభూతి తెలియజేసారు.

, , ,

నెహ్రూ అస్థినిమజ్జనంరోజు (8 తేదీ) సూళ్లూరుపేట బాలభటసంఘంవారు అంగళ్లు, హోటళ్లు అన్నీ మూయించారు. తాలూకాకాంగ్రెస్ కార్యదర్శిగారి హోటల్ తప్ప అన్నీ మూయబడినవి. కృష్ణమందిరంలో నెహ్రూజీ పటాన్నివుంచి శ్రద్ధాంజలి ఘటించబడింది. సాయంకాలం ఉత్సవానంతరం రాజాపార్కువద్ద సభజరిగింది. కె. రాజగోపాల్ శెట్టి, ఆర్. ఎం. అంజనేయులు, యాగంటి రామలింగం ప్రభృ

—తరువాయి 12 వ పేజీలో

ఒంగోలు

* హైకోర్టునుంచి జిల్లాకోర్టుకు
* నీటికఱవు తీరేదెప్పుడు?
* నెహ్రూ చితాభస్మ పేటికకు పౌరుల శ్రద్ధాంజలి
* ఆర్. టి. సి. బస్సుల బెడద

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కాణిపాటి శ్రీమన్నారాయణను తొలగిస్తూ ఒంగోలు మున్సిపల్ కమీషనర్ యిచ్చిననోటీసు మీద హైకోర్టులో స్టేపిటిషన్ పెట్టగా, జస్టిస్ శ్రీ కె. వి. ఎల్. నరసింహం త్రోసివేస్తూ పిటిషన్ను జిల్లాకోర్టుకు ట్రాన్స్ఫర్ చేసి యున్నారు.

. . .

గత కొన్నిరోజులుగా నీటిపంపులలో నీరురాక పౌరులు నానాయాతనలు పడుతున్నారు. ఇటీవల వెలంపల్లిదగ్గర నీరుకొట్టేమిషను చెడిపోగా, మరల కొత్త మిషను అమర్చియున్నారు. కాని, మళ్ళీఅది చెడిపోయినట్లున్నది. ఎలక్ట్రిక్ మోటారును తెప్పించాలని మున్సిపాలిటీ నిర్ణయించింది కూడా. పిడిగుండ్లపాటిదగ్గర, త్రోవగుంట దగ్గర నీటిపంపులను బ్రద్దలుకొట్టి నీరు తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఒంగోలు

—తరువాయి 12-వ పేజీలో



డాక్టరు కె. రాజమన్నారుగారి కుమారుడు డాక్టరు సత్యనాథ్, సౌభాగ్యవతి కనకలత బి. ఏ. (వీరి వివాహం గత 31 తేదీ తిరుచానూరులో జరిగింది)

పంచాయతీ వార్తలు

విరూరులో వెంకట్రామ రెడ్డి వర్గం

గొట్టిగుండాల వెంకట్రామరెడ్డి – కాపి రెడ్డివర్గాలు బలంగా ఢీ కొన్నవి. మొదటి వారికి 7, రెండవవారికి 3 స్థానాలొచ్చి; వెంకట్రామరెడ్డిగారి కుమారుడు, రాజ్యసభ సభ్యుడు రఘునాథరెడ్డిగారి బావమరదియైన వేణుగోపాలరెడ్డి అధ్యక్షుడుగ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినాడు. కాపిరెడ్డిని ఓడించిన కొల్లి వరదారెడ్డి ఉపాధ్యక్షుడైనాడు.

సర్వవాడలో తిమ్మయ్య

పది స్థానాలు పోటీలేకుండాపడ్డాయి. పదకొండవస్థానానికికూడా పోటీలేకుండా చేసి ప్రభుత్వబహుమానాన్ని పొందాలని, స్వతంత్ర పార్టీవారు ఉపసంహరించుకుంటే, కాంగ్రెస్అభిమానులే పోటీచేసుకున్నారట. ఆ స్థానానికి పులివర్తి పిచ్చయ్య ఎన్నికయ్యారు.

ప్రస్తుత అధ్యక్షుడు, ఉక్కుపిండం మాదాల తిమ్మయ్య మరలా అధ్యక్షుడుగా ఎన్నికైనాడు.

తోటపల్లిలో ఆదిశేషారెడ్డి

నెల్లూరు తాలూకా తోటపల్లి పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ పొన్నబాదు ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ దక్కిరాల బాలకృష్ణయ్య ఎన్నికైనారు.

గత సంవత్సరం సమితిలో ఉత్తమ పంచాయతీగా యెన్నికైన గ్రామమిది. అభివృద్ధికృషి ఆదర్శప్రాయంగా జరిగింది. ఆదిశేషారెడ్డికి శ్రీ నాయుడు దశరథరామరెడ్డిగారి సహకారం పూర్తిగాఫలించడం ఆ పంచాయతీరాణింపుకు కారణం. శ్రీ ఆదిశేషారెడ్డి ప్రజానురంజకత అభినందనీయమైనది.

—తరువాయి 12-వ పేజీలో



మప్పూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొల్లి వెంకటరమణారెడ్డి

కూనిరాగాలు *

'లోకలిస్టు'

కళాశాలల కబుర్లు

ఈ జూన్, జూలై మాసాలంతా విద్యార్థులది. కొత్తరక్తం విద్యార్థులు రావడం, సీట్లకు యెగబడ్డం, పాతవాళ్లు పైసీట్లకు నిల్చినలేకపోవడం–ఈ ఋతుపవనాలతో కాస్త రద్దీగావుంటుందిగాలి. అప్పుడే ట్రంకురోడ్లో కొత్తబట్టలు కొనుక్కోడానికని కొత్తకొత్త విద్యార్థిముఖాలు కనబడుతున్నాయి; సినిమా హాళ్లముట్టూ పచార్లు చేస్తున్నారు.

ఈ తరుణంలో మన విద్యాసంస్థల వ్యవహారాలెలా వున్నాయో కొంచెం పరికిద్దాం. కావలికాలేజీకి పి. యు. సి. పరీక్షాఫలితాల్లో వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మూడవస్థానం వచ్చింది. కావలి కాలేజిలో 61% వస్తే, నెల్లూరు కాలేజిలో 39% వచ్చింది. నెల్లూరు కాలేజి అట్టడుగున చేరిపోయింది. మంచిఫలితాలు సాధించి, మంచిపేరు తెచ్చుకొంటున్న కావలికాలేజికి (నా అభినందనలతో వారికవసరం లేకపోయినా) నా అభినందనలు.

అయితే కాలేజీల అభ్యున్నతికిపరీక్షాఫలితాలొక్కటే గీటురాయికాదు. మన కేంద్ర విద్యామంత్రి చాగ్లాగారికొక స్వప్నంవుంది. దేశంలో ప్రతిచోట బ్లాకుకొక మాడల్ పాఠశాలను, జిల్లాకొక మాడల్ కాలేజిని రూపొందించాలని. మాడల్ కాలేజి అంటే – బోధనా విధానాల్లోను, విద్యాస్థాయిలోను కొత్తకొత్త మార్గాలన్వేషించి ఉన్నత విద్యాప్రమాణాలు సాధించి, కేవలమొక విద్యాకేంద్రంగానేగాక ప్రాంతసువిశాల సంస్కృతీ కేంద్రంగాకూడా రూపొందాలని వారి స్వప్నం.

మన జిల్లాలోని రెండు కాలేజిల్లోను ఈ స్వప్నాలను ఋజువుచేసే యోగ్యతా, అర్హతా సర్వవిధాల కావలి కళాశాలకే వున్నది. కావలి విశ్వోదయ నిర్వాహకులకు విద్యపట్ల అపారమైన అభిమానముంది, అభిరుచివుంది, నాగరికమైనదృష్టి వుంది. ఒక విచిత్రమైన విషయమేమిటంటే అక్కడి కాలేజి ఉపన్యాసకుల్లో సోషలిస్టు, కమ్యూనిస్టు, కాంగ్రెసిస్టు రాజకీయాభిమానులూ, అనుభూతులూ వున్నారు. ఉన్నా, విద్యావిషయంలోమాత్రం రాజకీయాతీతమైన సమష్టిపూర్వక సయోధ్యతతోకూడిన సామరస్య వాతావరణంవుంది. బోధనాపద్ధతుల్లోకూడా తరచు సెమినార్లు, చిన్న చిన్న గ్రూపుక్లాసులని పెట్టి విద్యార్థుల్లో కొంత మౌలికమైన అభిరుచిని పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు.

అంతేకాదు, కళాశాల ఉపన్యాసకులను యెన్నుకొనే విషయంలోకూడా రాజకీయ ప్రమేయంతోకూడిన లేకమెంతేషన్లకు లొంగని పరిపక్వమైన వ్యక్తిత్వాన్ని కాపాడుకొంటున్నారు. ఇటీవల అక్కడ తెలుగుశాఖలో రెండు ఖాళీలేర్పడ్డాయి. వీటిని భర్తీచేసేందుకు కాలేజి గౌరవాన్ని యినుమడింపజేసే వ్యక్తులను తీసుకరావాలని కాలేజి నిర్వా

—తరువాయి 12.వ పేజీలో

మదనపల్లె ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

S. C. No. 236 of 1961 E. P. No. 808 of 1963

తమటం తిప్పారెడ్డి — — —వాది.

గణాచారి క్రిష్టయ్యశెట్టి — — —ప్రతివాది.

ఈ డిక్రీ బాకీకిగాను ప్రతివాది తా॥ క్రింద షెడ్యూలులో కనిన స్థావరాస్తిని పైకోర్టువారు కోర్టుయెదుట 14-7-64 తేదిన పగలు 11 గంటలనుండి బహిరంగముగా వేలం వేయింతురుగనుక సవాలుదార్లు వాయిదా దినం పై కోర్టువారివల్ల యీలం షరత్తులు తెలుసుకొని సవాలు చేసుకోవచ్చునని యిందుమూలకముగా యావన్మందికి తెలియచేయడమైనది.

—: షెడ్యూలు :—

చిత్తూరు డిస్ట్రిక్టు పీలేరు సబ్ డిస్ట్రిక్టుకు చేరిన వాయల్పాడు తాలూకా మూరేళ్ళ గ్రామంలో,

లాట్ నెం.	ఐటం నెం.	సర్కారు కుప్పం	రి. నెం.	యె. సెం.
(1)	1.	డిటో	320—2	0—80 పూరా
	2.	డిటో	322—3	1—70 కపిలబావిసహాపూరా
	3.	డిటో	338—00	0—35 పూరా
	4.	డిటో	322—2 పైకి	0—7½ సంస్పష్టం
	5.	డిటో	339—00 ,,	0—61 ,,
	6.	డిటో	341—10 ,,	0—62½ కపిలబావి,యీవత్తు

విస్తీర్ణములోను చెట్లలోను ½ భాగం సంస్పష్టం.

—వి. నంజుండప్ప, వాదివకీలు.

కృతజ్ఞతాభివందనములు

* * *

నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గములో తమ వోట్లు యిచ్చి, నన్ను గెల్పించిన ఓటరు మహాశయులకూ, నా విజయమే తమ విజయముగా భావించి రాత్రింబవళ్ళు కృషి చేసిన కార్యకర్తలకు, నా విజయం తెలిసినంతనే సంతోషమును ప్రకటిస్తూ, తమ సందేశములను పంపిన హితులకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనము లర్పిస్తున్నాను.

ఇట్లు,

మీ శ్రేయోభిలాషి,

సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి.

WANTED

For R. V. M. High School, Venkatagiri Town, Grade I Telugu Pandits, Mathematics and Science B. Eds or B. Ts. Apply to the correspondent.

గూడూరులో భూమి విక్రయం

నెల్లూరుజిల్లా గూడూరుటవునులో వేంచేసియుండు శ్రీ మూలస్థానేశ్వరస్వామి వారి దేవస్థానమునకు హక్కుభుక్తముగల తూర్పు గూడూరు సర్వే నెం. 609 విస్తీర్ణం య 1-19 సెంట్లు మెట్టభూమిని యిండ్ల ప్లాటులక్రింద గూడూరులో దేవస్థానం ఆఫీసువద్ద నెల్లూరుజిల్లా హిందూ దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరువారి సమక్షమున 27-6-64 తేది సాయంత్రం 3 గంటలకు బహిరంగముగ వేలం వేయబడును. పాటపాడదలచిన వారు ముందుగా రు. 100 లు ధరావతు చెల్లించి పాడుకొనవలయును.

—ఎ. ఎల్. నరసింహయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గూడూరు.

టెండరు నోటీసు

*

వంటచెరకు, తాటిచెట్లు, చిల్లర అడవి సరకు, రాతి క్వారీలు విషయమై, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నెల్లూరు నార్తు కార్యాలయంవద్ద జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచే గాని వారిచే నియమించబడినవారిచేగాని 30-6-64 తేది సాయంత్రం 3 గంటలకు సీల్డుటెండర్లు స్వీకరించబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. టెండర్లు పెట్టదలచినవారు మిగతవివరాలను నెల్లూరు నార్తు జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారితో పోస్టుద్వారాగాని, స్వయముగగాని సంప్రదించి తెలుసుకోవచ్చును

—మహమ్మద్ రఫియుద్దీన్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నెల్లూరునార్తు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు నవాబుపేట తాటికొండవారి వీధిలో 2/149 డోర్ నెంబరుగలయిల్లు. 84 అంకణముల స్థలంలో షుమారు 10 అంకణముల కట్టుబడిగల రెండుయిండ్లు. చుట్టూ ప్రహరీ, బావి, కరెంటు అన్నివసతులు గలవు.

—టి. పార్థసారథి,
(అదే యింట్లో కాపురం)

In the Court of the District Munsiff, Madanapalli.

O. S, 113/64 I. A. 842/64

The creditors of Paladugu Venkatesu & Paladugu Subbaiah. Represented by మైనేని చిన్న నాగయ్య. —వాది.

(1) ఎ. సుబ్బయ్య (2) పి. వెంకటేసు (3) పి. సుబ్బయ్య —ప్రతివాదులు.

నోటీసు:- వాయల్పాడు తా॥ నవాబుపేట మజరా, చాదికాడవల్లెలో వుండు పాలడుగు వెంకటేసు, సుబ్బయ్య గార్ల క్రెడిటర్సు అందరితరఫున, వాది ఈ దావా దాఖలు చేసియున్నారు. 13-7-64 తేదికి వాయిదా వేయబడినది. ఇతర క్రెడిటర్సు ఈ దావాలో పార్టీస్ చేరుటకు పిటీషను దాఖలు చేసుకొనవచ్చును

—ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి,
వాదివకీలు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

నెల్లూరుజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి శాసనమండలికి కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారలు విజయం పొందారు. వీరితో పోటీచేసిన శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి ఓడిపోయారు. ముగ్గురు అభ్యర్థులకు వచ్చిన ఓట్లవివరం:-

సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి	443
పొన్నలూరు వీరరాఘవరెడ్డి	378
పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి	315
చెల్లనివోట్లు	16

ఈ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 1198.

సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డికి మొదటి లెక్కింపులో గెలుపుకు అవసరమైనదానికంటే 64 ఓట్లు ఎక్కువరాగా; శ్రీ వీరరాఘవరెడ్డికి నాల్గుఓటుతక్కువై, రెండవ లెక్కింపులో విజయంపొందారు.

ఎన్నికసమయంలో మంత్రి శ్రీ పి. సి. నెల్లూరులోవుండడం, వారి సలహా సంప్రతింపులు కాంగ్రెస్అభ్యర్థుల విజయానికి యెక్కువ దోహదంచేసింది.

రెండవపర్యాయం ఎన్నికైన శ్రీ వీరరాఘవరెడ్డికి; క్రొత్తగా రాజకీయరంగంలో ప్రవేశిస్తున్న శ్రీ వెంకటకృష్ణారెడ్డికి మా శుభాభినందనలు తెలియజేస్తున్నాము.

. . .

ఎన్నిక జరిగిపోయిందికాబట్టి, కాంగ్రెసుకు అఖండవిజయం చేకూరిందికాబట్టి మనసువిప్పి కొంత ముచ్చటించుకుందాము.

కాంగ్రెస్అభ్యర్థులనిర్ణయం ఏ దృష్టితో చూచినా సముచితంగా కనబడదు. జిల్లాకు రెండుస్థానాలొస్తే, అవిరెండూ జిల్లా దక్షిణభాగానికి, అందులో ఒక్క గూడూరుపట్టణానికే యివ్వబడినవి. ఇప్పుడు వెంకటగిరి శ్రీ వెంకటస్వామిరెడ్డితో కలుపుకుంటే శాసనమండలి మూడుస్థానాలూ దక్షిణనెల్లూరుకు, అందులో గూడూరుడివిజన్‌కే దత్తమైనట్లు కాగలదు. ఎనిమిదితాలూకాలున్న ఉత్తరభాగము, లక్షణనా భాగల నెల్లూరు పూర్తిగా విస్మరింపబడినవి. కులవర్గప్రసక్తి లేవడం అనుచితము, బాధాకరము ఐనా, అటిట్లా చూచినపుడుకూడా ఈలోపం స్పష్టంగా కనుపిస్తుంది.

ఇక రాజకీయంగా పరిశీలిస్తే కాంగ్రెస్ సోషలిస్టుధ్యేయానికి యిది ఏమాత్రం అనుగుణంగాలేదు సరికదా, ప్రత్యక్షవిరుద్ధమని చెప్పకతప్పదు. వేదికలమీద సోషలిజాన్ని గూర్చి మహోపన్యాసాలిచ్చినందువల్ల మధ్యతరగతుల నాయకత్వమని చెప్పుతున్నందువల్ల; 'సరిగపంచలువార'ని ఎత్తిపాడినందువల్ల ప్రయోజనంలేదు. తమ సోషలిస్టుమార్గము, తమ సామాన్య ప్రజా సంక్షేమదృష్టి క్రియారూపంలో కనబడినప్పుడే హర్షణీయము, అభినందనీయము అవుతుంది. వ్యక్తిగత అభిమాన దురభిమానాలు, లాయల్టీలు విశాలమైన ఆదర్శం ముందు అప్రధానం కాగలిగినప్పుడే రాజకీయరంగం ఆరోగ్యకరంగా వుంటుంది.

స్వతంత్రపార్టీని ధనికులపార్టీఅని అంటున్నాము. అందులోనివారిని అభివృద్ధి నిరోధకులక్రింద జమకడుతున్నాము. అలాంటి మనం మన అభ్యర్థుల నిర్ణయంలో కాంగ్రెస్‌కు-స్వతంత్రపార్టీకి తేడా చూపలేకపోతే, ఎట్లా సమర్థించుకోగలము? ఎంతకాలం కర్రపెత్తనంతో, గ్రుడ్డిబలంతో నెట్టుకొని పోగలము? అయితే మీరెట్లా కాంగ్రెస్ అభ్యర్థులను సమర్థించారు అని మమ్ము ప్రశ్నించవచ్చు. ఈనాడు దేశభవిష్యత్తును తీర్చిదిద్దగలపార్టీ కాంగ్రెస్ తప్ప మరేదీలేదని మా దృఢ విశ్వాసం. దానిని ఇప్పుడు బలహీనపరచడం దేశానికి అపకారం చేయడమని మా గట్టినమ్మకం. అందువల్లనే కండ్లుమూసుకొని, వ్యక్తుల ప్రసక్తి పెట్టుకోకుండా, త్రికరణశుద్ధిగా కాంగ్రెస్‌ను బలపరచాము, కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షించాము. మేమే కాదు, మావలెనే ఈ ఆత్మసంఘర్షణలో పడి కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ అభిమానులు వేలసంఖ్యలోవున్నారు. ఎవరైతే మాత్రం ఎంతకాలం ఆత్మవంచన చేసుకోగలరు?

ఇది మేమువ్యక్తిగతంగా చేస్తున్నవిమర్శకాదు. సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఈ విమర్శకునికి సన్నిహిత సహపాఠి. పాతికేళ్ల క్రితం సత్యాగ్రహిగా ముందుకొచ్చిన విద్యార్థి అయిన ఈ విమర్శకుని లేతహృదయంలో ఆనాడు చెరగనిస్థానాన్ని ఏర్పరచుకున్న వారిలో శ్రీ వీరరాఘవరెడ్డి ఒకరు. అందువల్ల ఇది వ్యక్తిగత విమర్శక్రిందకాదని స్తే పొరపాటనిచెప్పవలసివుంటుంది. కాంగ్రెస్ నాయకుల మాటలకు-చేతలకువున్న అగాధాన్నిచూసినపుడు కలుగుతున్న ఆవేదనే ఈనాలుగుమాటలకు కారణం.

శ్రీ గోపాలరెడ్డి

డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న ఎక్స్‌ప్రెస్‌లో వచ్చారు. నెల్లూరులోనే వున్నారు.

శ్రీ పి. సి.

కౌన్సిల్ ఓటింగ్‌కై 14 తేది నెల్లూరుకు వచ్చిన మంత్రి శ్రీ పి. సి. 17 తేది ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు పోయారు. స్టేషన్‌లో పందలసంఖ్యలో వుండిన వారి అభిమాన అనుచరబృందం వీడ్కోలిచ్చింది.

శ్రీ బొద్ద లక్ష్మినరసారెడ్డి, ఆ ఉదయమే బుచ్చి పంచాయతీ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బొద్ద అన్నారెడ్డిచేత పి. సి. కి పూలమాల వేయించారు. శ్రీ పి. సి. ఆ మాలనుతీసి, 'రామార్పణం' అన్నట్లుగా ప్రక్కనున్న డి. ఎం. కె. రెడ్డిగారి మెడలో వేశారు.

7 వ ఫారం ఫలితాలు

ఈ సంవత్సరం జిల్లాలో 7 వ ఫారం పరీక్షలకు సంబంధించి వివిధ స్కూళ్ల ఫలితాలు—

స్కూలు	పరీక్షకు కూర్చున్న వారు	ఉత్తీర్ణులైన వారు	శాతం
సెంట్ జోసెఫ్స్	19	16	84
విశ్వోదయ-గరల్స్	12	8	67
కందుకూరు	56	35	62
గూడూరు	52	23	44
మోడల్ స్కూలు	25	11	44
సెంట్ పీటర్సు	48	20	42
వి.ఆర్.హైస్కూలు	115	40	35
ఆర్. ఎస్. ఆర్.	125	15	12
కమూరిదేవి	33	3	9

ఎస్. ఎస్. ఎల్. సి.

వివిధ స్కూళ్లకు సంబంధించి ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితాలు—

స్కూలు	పరీక్షకు కూర్చున్న వారు	ఉత్తీర్ణులైన వారు	శాతం
కావలి	29	26	90
గరల్స్‌ట్రైనింగ్	15	13	86
సింగరాయకొండ	43	37	86
మహమ్మదాపురం	60	51	85
పాతకమూరు	18	15	83
కోట	38	30	79
ఉలవపాడు	36	28	78
ముప్పవరం	18	13	72
ఉదయగిరి	34	24	71
విశ్వోదయ-బాలురు	41	29	71
దర్శి	20	14	70
కలిగిరి	25	17	68
బ్రాహ్మణక్రాక	19	13	68
కొండపి	12	8	67
చిట్టగుంట	71	45	63
వెంకటగిరి-గరల్స్	23	14	61
పామూరు	37	22	60
చెన్నవల్లిపాళెం	27	16	59
లింగసముద్రం	24	14	58
వింజమూరు	26	15	57
వరిగొంటపాడు (నెల్లూరు)	21	12	57
మున్సిపల్ గరల్స్	23	13	56
ఇందుకూరుపేట	63	34	54
చెన్నూరు	34	18	53
తర్లుపాడు	45	24	53
గండవరం	31	16	52
పొదిలి	67	35	52
సైదాపురం	14	7	50
ఆర్. వి. ఎం. (వెంకటగిరి)	244	70	30
రాపూరు	30	15	50
నాయుడుపేట	64	32	50
పెద్దపవని	20	10	50
ముత్తుకూరు	46	23	50
ముదివర్తిపాళెం	30	15	50
ఎ. వి. ఎం.-గరల్స్	66	31	47
నర్రవాడ	11	5	45
ఓరియంటల్-నెల్లూరు	9	4	44
వలిగండ్ల	26	10	42
అనంతసాగరం	12	5	42
సి. ఎ. ఎం.	244	70	30



గూడూరు రవీంద్ర కళామందిర్‌వారి చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతున్న శ్రీ డి. ఎస్. రెడ్డి; ఎడమవైపు నున్నవారు మందిర్ అధ్యక్షుడు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి.

అవి – ఇవి

మన శ్రీ బాలకృష్ణారెడ్డిగారి బోష్ మిల్ కంపెనీతో వ్యాపారసంబంధంకల జపానుసంస్థ శన్యో ట్రేడింగ్ కంపెనీ, మన ప్రధాని మరణానికి సానుభూతి తెల్పుతూ కేబిల్ పంపింది.

. . .

పండిట్జీ అస్థినిమజ్జనంరోజు నెల్లూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగుసొసైటీ రెండువేలమంది పేదలకు అన్నదానంచేసి చరితార్థమైంది. అధ్యక్షుడు శ్రీ వెంకటసుబ్బారెడ్డి ఖద్దరుగోత్రికుడుకదా!

. . .

పర్లపాటి మస్తాన్, పసుపులేటి పార్థసారథిలను ట్రంకురోడ్డులో పొడిచిన నేరానికి గునుపాటి చంద్రయ్య వగైరాలకు క్రిందికోర్టులో విధించినశిక్షను, అప్పీలులో అడిషనల్ జిల్లాసెషన్సుజడ్జి శ్రీ పున్నయ్యగారు ధృవపరచారు.

. . .

—తరువాత 7 వ పేజీలో

కృతజ్ఞత

* * *

శాసనమండలి ఎన్నికలో నాకు ఓటుచేసి నా విజయానికి తోడ్పడిన సమితిసభ్యులు, మునిసిపల్ కౌన్సిలర్లు, జిల్లాపరిషత్తు సభ్యులకు; నా విజయానికి అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్‌వాదులు, తదితర కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు అందజేస్తున్నాను.

నా విజయవార్త ప్రకటింపగానే నన్ను అభినందిస్తూ శుభాకాంక్ష సందేశాలు పంపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకుకూడా నా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

నాపట్ల రెండవ పర్యాయంకూడా స్థానికసంస్థల ప్రతినిధులు వుంచిన విశ్వాసానికి మరొకసారి ధన్యవాదములు చెప్తూ - దానికి అర్హుడ్నిగా శాసనసభారంగంలో వర్తించుకోగలనని మనవి చేస్తున్నాను.

గూడూరు
17-6-64

భవదీయుడు,
పొన్నలూరు వీరరాఘవరెడ్డి.




వెంకటగిరి సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన
శ్రీ గోపాలకృష్ణ యాచేంద్ర శ్రీ పెట్లూరు రాఘవరెడ్డి

సమితి ఎన్నికలు

ఇందుకూరుపేటలో భక్తవత్సలురెడ్డి, వెంకటగిరిలో రాజకుమార్ ఏకగ్రీవ ఎన్నిక

ఈరోజు ఎన్నిక జరుగవలసిన 9 సమితులలో, నాలుగు హైకోర్టు స్టేవల్ల నిలిచిపోగా; వెలిగండ్ల, పొదిలి, వెంకటగిరి, ఇందుకూరుపేట, తాళ్ళూరు ఎన్నికలు జరుగుతున్నవి.

ఇప్పటి వాతావరణాన్నిబట్టి ఒక్క సమితితప్ప తక్కినవన్నీ కాంగ్రెస్ హైవనం కానున్నట్లు మాజీ ప్రజాశిక్షామంత్రికి అధికారపార్టీ కబురువంపినట్లుంది. ఐతే ఆ ఒక్క సమితి మహానందగారి తక్కిబాడుగా వుంటుందేమో! కాంగ్రెసేతరులకు పోయేది అంతకంటే ఎక్కడా కనబడడం లేదు.

ఈరోజు ఇందుకూరుపేట సమితికి శ్రీ అనం భక్తవత్సలురెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డి ఉపాధ్యక్షుడుగా నిష్పోటీగా ఎన్నికైనారు. భక్తవత్సలరెడ్డిపేరును శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డిగారు బలపరచారు.

వెంకటగిరిలో రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణ యాచేంద్ర అధ్యక్షుడుగా, శ్రీ పెట్లూరు రాఘవరెడ్డి ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. వెంకటగిరికి సంబంధించినంతవరకు యిది గొప్ప విజయమే.

—

కౌన్సిల్ ఎన్నికలకు నామినేషన్లు

చిత్తూరు–నెల్లూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గానికి డాక్టరు ఎం. వి. కృష్ణారెడ్డి, శ్రీ డి. శ్రీకృష్ణ, డై. సి. రంగారెడ్డి, దుప్పూరు వెంకటకృష్ణారెడ్డి, సి. కృష్ణప్ప–

వుపాధ్యాయ నియోజకవర్గానికి కె. కమలనాథన్, వేగూరు వెంకటప్పయ్య, సింగరాజు రామకృష్ణయ్య, పి. వెంకటరామయ్య–

గారలు నామినేషన్లు దాఖలుచేశారు. పైవారిలో ముగ్గురు, క్రిందివారిలో ఇద్దరు చిత్తూరు వారు.

వీరి అభ్యర్థిత్వాలను ప్రతిపాదించినవారి పేర్లు తదితర వివరాలు మరువారం

తలమంచిలో కమ్యూనిస్టులకు శృంగభంగం!

కమ్యూనిస్టుల దౌర్జన్యచర్యలవల్ల అగిపోయిన వార్డుసీటుగూడా శ్రీ వేగూరు సుబ్బానాయుడుకే వచ్చింది. దీనితో సుబ్బానాయుడు వర్గానికి 7, కమ్యూనిస్టు నాయకుడైన ముత్యాల చిదంబరం వర్గానికి 2, స్వతంత్రునికి 1 వచ్చాయి. సుబ్బానాయుడు చేతిలో చిదంబరం చిత్తుగా ఓడిపోయాడు. సుబ్బానాయుడికి 131 ఓట్లు రాగా, చిదంబరానికి 24 మాత్రమేవచ్చాయి. ఇదీ తలమంచిలో కమ్యూనిస్టుల బలం!

అధ్యక్షుడుగా తిరుగా శ్రీ సుబ్బానాయుడే నిష్పోటీగా ఎన్నికైనాడు. శ్రీ తక్కెళ్లపాటి కేశవులునాయుడు ఉపాధ్యక్షుడు.

బుచ్చిలో దొడ్లవారు

బుచ్చి పంచాయతీ అధ్యక్షఎన్నిక 17 తేది జరిగింది. నిర్బంధితులైన సభ్యులలో ధర్మాగ్రహావేశం ప్రవేశించి వుంటుందేమో నన్న భ్రమతో కాబోలు శ్రీ మేనకూరు బాలయ్య పోటీచేసినట్లుంది. కాని శ్రీ దొడ్ల అన్నారెడ్డిగారే అధ్యక్షుడుగా ఎన్నికైనారు. వీరికి 7 ఓట్లు, బాలయ్యకు 6 వచ్చాయట.

—

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

మందుల పలుకుబడి, ధనంలాంటివి స్వైర విహారం చేస్తున్నాయి. పి. సి. సి. వారు సమితిఅధ్యక్షుని ఎన్నికల్లో కాంగ్రెసుఅభ్యర్థిని నిర్ణయించడంలో తోడ్పడేటందుకు పంపించిన ప్రతినిధులు అసలు పార్టీసమావేశాలు జరుపక, సభ్యులందరినీ సంప్రదించక, ఆయాజిల్లాలో పలుకుబడిగల మంత్రిగారి ఇష్టానుసారం నిర్ణయాలు, తీర్పులు యిస్తున్నారు.

ఎన్నికలతతంగం ఒకవైపు యిలా వుంటూంటే, మరొకవైపు క్రొత్తసమితుల హద్దులనిర్ణయంలో జరిగిన అవకతవకల కారణంగా ఎన్నో రిట్ పిటిషన్లు హైకోర్టులో దాఖలుకావడం, కోర్టువారు స్టే ఆర్డర్లు యివ్వడం జరుగుతున్నది.

గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కొన్ని ప్రత్యేకాంశాలు స్పష్టమవుతున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన 7 వేల గ్రామాలలో బహుళసంఖ్య వెనుకబడిన జిల్లాలు అనదగిన అదిలాబాదు, మెదక్, విశాఖపట్టణం, శ్రీకాకుళం, నిజామాబాదు, హైదరాబాదులకు చెందినవి. తెలంగాణా ప్రాంతంలో అదివరకు గ్రామపంచాయతీలకు దూరంగావుంటూన్న పెద్ద భూకామందులు ఈసారి ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. నల్లగొండలాంటి రాజకీయ చైతన్యంవున్న జిల్లాలోకూడా ఈ వర్గానిదే పైచేయి అవుతున్నది. సంపన్నమైన సర్కారుజిల్లాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు, సాధారణ ఎన్నికలు జరిగినంతటి ఆర్భాటంతో, పెద్దపెట్టున జరిగాయి. డబ్బు ధారాళంగా వినియోగమైంది. గ్రామకక్షలు, విరాళంరూపంలో లంచం యిచ్చేటందుకు ప్రభుత్వం ప్రయత్నించినా, ఇంకా హెచ్చాయేకాని తగ్గలేదు. బాగా చైతన్యం వున్నవి అనుకున్న గ్రామాల్లోనే వోటర్లపైన ధన ప్రభావం బాగా పనిచేసింది.

—

నెహ్రూ స్మృతి

(మొదటి పేజీ తరువాయి)

కొండవద్ద నిర్మితమవుతున్న ఈ మహా ప్రాజెక్టుకు, నాగార్జునసాగర్ అనే పేరు ఆయనే పెట్టారు. దీన్ని మార్చడం సముచితమనిపించడంలేదు. నందికొండ ప్రాంతంలో 2000 సంవత్సరాలక్రితం ఇక్ష్వాకుల కాలంలో విజయపురిపేర గొప్ప సామ్రాజ్య తిక ధార్మిక కేంద్రం విలసిల్లింది. అక్కడే ఒక విశ్వ విద్యాలయంకూడా, నలందా, తక్షశిల విద్యాకేంద్రాలవలె ఖ్యాతిచెందినట్టిది ఎంతోకాలం విద్యావిజ్ఞానాలను ప్రసారంచేసింది. నెహ్రూగారు ఈ నందికొండకు మళ్ళీ విజయపురి అని పేరుపెట్టారు. ఈ పేర్లను మార్చడం కంటే, విజయపురిని మళ్ళీ విద్యావిజ్ఞాన కేంద్రంగా రూపొందించి ఆ కేంద్రానికి నెహ్రూగారిపేరు పెట్టడం సముచితంగా తోస్తున్నది. ఇది పాతకొత్తల కలయికకు కూడా తోడ్పడుతుంది.

మూడవ ప్రణాళికలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో నాల్గవ విశ్వవిద్యాలయాన్ని స్థాపించే ప్రతిపాదనకు అత్యవసర పరిస్థితి కారణంగా తిలోదకాలు యిచ్చారు. ఈ పథకాన్ని పునరుద్ధరించడం అవసరం. ఈ విశ్వవిద్యాలయాన్ని నాగార్జున సాగర్‌కు అనుకొనివున్న విజయపురిలో స్థాపించి దానికి నెహ్రూ విశ్వకళాపరిషత్తు అని నామకరణం చేయవచ్చును. ఆసియా, ఆఫ్రికా ఖండములలో మేలుకొలుపులనుపాడి, ఈ ఖండవాసులలో పరస్పర అభిమానం, సమైక్యతను పెంపొందించేటందుకు, నెహ్రూగారు చేసిన కృషికి ప్రతిబింబంగా, అన్నిదేశాల విద్యార్థులు ఈ విశ్వకళాపరిషత్తులో తమవిద్య, విజ్ఞానతృష్ణను తీర్చేవిధంగా విస్తృత ప్రాతిపదికపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఒకపథకాన్ని తయారుచేసి అమలు చేయడం అవసరం. మరొక విశ్వవిద్యాలయాన్ని హైదరాబాదులోనే బనారసు, అలీఘర్, విశ్వభారతివలె, కేంద్రం ఆధ్వర్యంలో స్థాపించాలనే తలంపు భారత ప్రభుత్వానికివుందని తెలుస్తున్నది. ఈ పథకాన్నీ, గుంటూరులో మూడవ ప్రణాళికభాగంగా స్థాపించదలచిన విశ్వవిద్యాలయ పథకాన్నీ జోడిస్తే, బ్రహ్మాండమైన అఖిలాసియా, ఆఫ్రికా దేశాల్లో జ్ఞానదీపికగా వెలిగే విశ్వకళాపరిషత్తును విజయపురిలో స్థాపించడం కష్టంగాదు.

నెహ్రూగారికి పిల్లలపైఅపారమైన అభిమానం, ప్రేమ. వారికివిశ్వత్తును ఉజ్వలం చేయడానికే ఆయనతలపెట్టిన ప్రణాళికాలు ఉద్దేశించబడ్డాయి. రాజస్థాన ప్రభుత్వం వచ్చే ఆయన జన్మదినోత్సవం నాటికి తమ రాష్ట్రమంతటా 25 బాలుర పార్కులను నిర్మించాలని నిర్ణయించింది. ఇలాంటి పథకాన్ని మరొక రూపంలో ఐనప్పటికీ, మన రాష్ట్రంలోకూడా రూపొందించాలి. స్టేడియంలపేరిట రాజధానిలోను, కొన్ని జిల్లాకేంద్రాలలోను ప్రస్తుతం నిర్మిస్తున్నారు. ఇవిఎక్కువగా క్రికెట్ ఆటకు మాత్రమే వుపయోగపడతాయి. ఈదేశంలో క్రికెట్ ఆడేవారిసంఖ్య చాల తక్కువ. ఇక ముందుకూడా ఆడగలఆర్థిక స్తోమతహెచ్చు యువకులకుండదు. ఇది అసలు జీవానాన్ని కష్టించి పనిచేయవలసిన అవశ్యకతలేని ప్యూడల్ వ్యవస్థలో మాత్రమే రాణించగలఆట. మనదేశ వాతావరణానికికూడా ఇది తగినదికాదు. వాటికంటే ఫుట్‌బాల్ హాకీలాంటి ఆటలు హెచ్చుమంది యువతీ యువకులకు అందుబాటులో ఉంటాయి. వారి ఆరోగ్యాలకు కూడా అవి ఉపకరిస్తాయి. ఇందుకోసం తగు సౌకర్యాలు కల్పించబూనడం సోషలిస్టు సమాజలక్ష్యం కల ప్రభుత్వం కనీసబాధ్యత. ప్రతిఊర్లో ఒక ఫుట్‌బాల్‌గ్రౌండు, అన్నిహంగులు కల చిల్డ్రన్స్‌పార్కు ఏర్పాటు చేయగలిగితే నెహ్రూఆత్మ తప్పకుండా సంతోషిస్తుంది.

—

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

శాసనమండలిఎన్నికలో గెలిచిన శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డికి 16 తేది సాయంకాలం గూడూరుపౌరులు ఆనందోత్సవంజేసారట. ఫలితం వినకుండానే హైదరాబాదుకుపోయికూర్చున్న శ్రీ వీరరామవరెడ్డి ఈ ఆనందంలో భాగస్వామి కాలేకపోయారు.

. . .

నెల్లూరుటవునుకు అర్. డి. ఓ. శ్రీ జగదీశ్‌జీ ఈవారంలో 479 బస్తాల చక్కెర విడుదలచేశారు. కరవు తీరుతుంది!

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8½ క్వి. (పుట్టి) రూ 400 లు మొదలు రూ 410 వరకు వున్నది.

—

GUIDES! ★ GUIDES!
English Grammar & General Mathematics. Praised by many Headmasters & Assistants. Most useful for High School Children.
Specimen copy to Headmasters only.
— For Details —
VIDYODAYA PUBLICATIONS
CUDDAPAH (A. P.)

అపూర్వ అవకాశము! గొప్ప ప్రైజులు!! త్వరపడుడు!!!
ప్రభుత్వ అనుమతిపొందిన "ధర్మనిధి" సంస్థల లాటరీలు.
R. W. A. C. చారిటీఫండ్ లాటరీ పా॥ డ్రా తేది 6-7-64.
చందా టిక్కెట్లు రూ. 1/- :: 19 టిక్కెట్లు (ఫారం) రూ. 10/- లు.
K. C. చారిటీస్‌ఫండ్ లాటరీ పా॥ డ్రా తేది 10-7-64.
చందా టిక్కెట్లు రూ. 1/- :: 14 టిక్కెట్లు (ఫారం) రూ. 10/- లు.
"బారాబతి రాఫిల్" డ్రా తేది 12-7-64.
చందా టిక్కెట్లు రూ. 1/- :: 18 టిక్కెట్లు (ఫారం) రూ. 11/- లు.
పై సంస్థల ఫ్రీ పెయిడ్ (ప్రైకము ముందుగా చెల్లించి పొందబడు పద్ధతిన) టిక్కెట్లు 30-6-64 తేదివరకు మాద్వారా పొందుటకు అవకాశంగలదు.
— ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటర్సు —
N. V. ఆచారి – "శ్రీనివాస్‌ట్రస్ట్"
ట్రంకురోడ్డు (టౌనుహాలుఎదుట) నెల్లూరు.

అత్యుత్తమ శిక్షణ! జయం నిశ్చయం!
మంచి ట్యుటోరియల్ శిక్షణ కావలసినపుడు వేరు యోచనెందుకు?
15 సం॥లుగా ఉత్తమ విద్యాసేవ చేయుచున్న ట్యుటోరియల్ సంస్థ.
శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,
51, ఆచారివీధి - నెల్లూరు (స్థాపితం - 1950)
P. U. C. 7th ఫారం., మెట్రిక్., S. S. L. C. 2 నుండి 6 ఫా॥
లకు అన్నిసబ్జక్టులలో అత్యుత్తమ శిక్షణ! ప్రతిసంవత్సరం మంచిఫలితములు!
లాబొరేటరి – హాస్టల్ – బాలికలకు ప్రత్యేకతరగతులు గలవు.
కాలేజి - స్కూలువిద్యార్థులకు ప్రత్యేక సాయంత్రపు తరగతులు.
యేర్పరుపబడినవి. MODERATE FEES.
డి. శ్రీనివాసరావు. డైరెక్టరు. డి. వెంకట్రావు M. A. ప్రిన్సిపాల్.

ENQUIRIES SOLICITED
CHANDA PAINTS OF
M/s. South Indian Export Co., Ltd.,
Machinery Paints and Chemicals Ltd.;
ARMSTRONG SMITH CO., LTD.,
Engineering Materials.
S. V. TRADERS,
PHONE No. 465
17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office,
NELLORE.

PLEASE
REMEMBER, over all these 15 years, Sri VTC has always stood for a high-standard of tutorial work meant for students' REAL IMPROVEMENT.
Needless to say, SRI VANI TUTORIAL COLLEGE has been well recognised to be a reliable institution...

గవర్నమెంటువారి పుస్తకములు

1-వ తరగతినుండి, 6-వ తరగతి వరకు మావద్ద అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

పబ్లిషర్సు:

ఎ. యల్. రెడ్డి అండ్ కో.,

ఇండియన్‌బ్యాంకు వీధి, నెల్లూరు.

మంచి మాగాణిభూమి విక్రయించబడును.

నెల్లూరు B-II-లో చేరిన ఎలిజిపాళెం మిట్ట మాలాడపూర్వులో యుండు య 7—22 సెంట్లు మాగాణిభూమి విక్రయించబడును - వివరములకు:-

టి. రామచంద్రరావు,

18/1, కృష్ణాపురం, కోడంబాకం - మద్రాసు 24.

తణుకు డి॥ ము॥ కోర్టులో

Sc. 10 of 62. E. P. 225 of 63.

కొనగళ్ళ మీరమ్మ వగైరాలు—వాదులు.

లింగం రంగయ్యవగైరాలు —ప్రతివాదులు.

వాద్లుతరపు దాఖలుచేసిన అడ్వర్టైజిమెంటు:

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా అత్తిలి సబు డి. లో చేరిన అత్తిలి గ్రామం తాలూకు ప్రతివాదులు హక్కు భుక్తములో వున్నటువంటి నెం. 15/38-A కు, 8-వ వార్డు తాటియాకుల యింటికి హద్దులు: [తూ-ద] ఇళ్ళ సుబ్బారావు పంటభూమి [ప] రాజవీధి [ఉ] కొండేటి సీతారామయ్య గారియిల్లు. ఈ హద్దులమధ్య చ. గ. 200 ప్రదేశము న్ను, యిందులోని తాటియాకుల యిల్లు, తల్పులు, ద్వారబంధములు, సైతప్పనహా.

సదరు ఆస్తి 29-6-64 తేది సోమవారంరోజు పగలు 10 గంటలు లగాయతు పై కోర్టువారి యెదుట బహిరంగముగా వేలము వేయబడును. సదరు ఆస్తికి లావాదేవీలు ఏమియ్నిలేవు.

సర్కారుపాట రూ. 500/- లు.

—రామకూర పర్వతరాయణమూర్తి వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 95 of 1963.

పైడాకుల రమణయ్య —వాది.

పైడాకుల రామయ్య —ప్రతివాది.

ప్రతివాదికి దావానోటీసు:-

యీ నెంబరు వాది దావా షెడ్యూలు దాఖలాఆస్తి పంపక స్వాధీనం వగైరా పరిహారములు కోరుచూ పై కోర్టులో దావా చేసినందున ప్రతివాదికి నోటీసు నిమిత్తం 24-6-64 తేదికి వాయిదాచేయబడియున్నది. కావున్ యీ విషయమై ఆక్షేపణలు వున్నయెడల వాయిదారోజు పగలు 11 గంటలకు అడ్డుగాని, వకీలుద్వారా గాని పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల యీ దావాను ప్రతివాది పరోక్షమున విచారించి తీర్మానించబడును.

—ఆర్. వి. కృష్ణమూర్తి అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

Ses. No. 367 of 1956.

E. P. No. 7 of 1964.

పోమవరపు గోవిందరెడ్డి —ట్రాంస్‌ఫర్ డిక్రీహోల్డరు.

(1) వేమిరెడ్డి కాంతమ్మ
(2) ఆ. వెంకటరెడ్డి } —ప్రతివాదులు.

యీ నెంబరు 2-వ ప్రతివాదికి వేలము నోటీసు నిమిత్తం 2-7-64 తేదికి వాయిదా వేయబడి వున్నది. ఆక్షేపణలున్న యెడల పై వాయిదారోజున పగలు 10 గంటలకు పై కోర్టుకుహాజరై తెలుపుకోవలెను.

—కె. కోటారెడ్డి, ట్రాన్స్‌ఫరు వాది అడ్వకేటు.

జనవాణి

పంచాయతీ జాతర

అరాజకాన్ని అధిష్ఠాన దేవతగా ఏర్పరుచుకొని; ధనబలాన్నే ప్రధాన అర్హతగా భావించుకొని; దౌర్జన్యాన్ని, అల్లరితనాన్ని, కలహాలోజనాన్ని ప్రధాన అంగములుగా పదిలపరచుకొని, తెల్లటోపీల అగ్రశ్రేణి అహాయకుల ప్రమేయంతో పగలి కలలు గన్న పోషలిజాన్ని (ప్రజాశక్తియుత పరిపాలనాన్ని) కాళ్ళక్రింద నలగద్రొక్కుతూ, కల్లుసంట్లను రూపాయల నంచులను చెరిఒకచేత అడగనివారికికూడ అందిస్తూ, గ్రుడ్డివానిచేతి పిల్లంబులవంటి ఓట్లను ప్రోగుచేసుకుంటూ, కంట్రాక్టరుల నిర్బంధ విరాళాలతో పుత్ర్వాలు చేసుకుంటూ, వీధి భాగవతమునందలి రెండు అలరణాల భజకీర్తుల రాజులవలె ఊరూర తిరుగుచు అనందిస్తుండే పంచాయతీరాజుల ఎన్నికల అలజరి తిరునాళ్ళు, కాదు, జాతర రేపో మాపో ముగిసిపోగలదు. కారులు లేవదీసిన మట్టి దస్తాల దుమ్ముదుమారము అణిగిపోగలదు. నెమ్మదిగా శైత్యను దింపుకుంటున్న నష్ట, అదృష్ట జాతకుల ఓట్ల గాయములు మానిపోగలవు.

ఈ రచనలో ఒక్కమందికూడ లేక పోలేదు. నీతి మీద, సౌజన్యముమీద, సత్యముపైన ఎందువల్లనో కాస్త దయదలచిన ఈ కిరాతకులు మనజిల్లాలో ఎన్నడో దబ్బి, లేక రావసిద్ధముగా మంచము పట్టియున్న కాంగ్రెసు పేరును వైతరణీ నదిలోని యీ బురదలోకి జొబ్బుపట్టుకొని యీడవలేదు. త్వరలో జరుగబోవు సమితి, పరిషత్తు (పేర్లను చెడిపినారు) ఎన్నికలలోకూడ కాంగ్రెసు మాతకు యీ అరాజులు ప్రజాసీకము ఎదుట వస్త్రాపహరణ అవమానాన్ని తప్పింతురని నా ఆశ.

లేకుంటే గడ్డిమరిమిన "కాంగ్రెసు" చూడను ముందుపెట్టి ప్రజలను మోసగించి నట్టువుంటుంది. మొదట మొదట పాలు రావచ్చుకాని, తర్వాత రాబోయ్యేది నెత్తురే. ఇన్నాళ్లు కాయకష్టంచేసి పాపం ఎత్తుబట్ట కపిలఎద్దును మందిపెద్యగాడని, కాసాయి వాడికర్పించడం తగనివని.

— వెన్నెలకంటి రాఘవయ్య.

— కొరవ 11వ పేజీలో

రచయితగా నెహ్రూ

(4 వ పేజీ కొరవ)

అని. అందులో యెవరికీ 'నేను చదివాను' అనే దమ్ములేకపోయాయి, ఒక్క నెహ్రూ గారికితప్ప.

ఇన్నిచదివినా అయనెప్పుడూ గొప్పలు చెప్పుకోలేదు. అనేక బృహత్తరగ్రంథాలు వ్రాసినవారైనా "నేనేమీ సాహిత్యవేత్తను కాదు, కాకుంటే ఏదో కాస్త జర్నలిస్టునుకాజీ వాణ్ణి" అని మాత్రమే చెప్పుకున్నారు. చాలమంది ఎరుగకపోవచ్చుగాని, అయనే స్వయంగా తనతండ్రితోకలసి 1919 లో కొన్నాళ్లు 'ఇండిపెండెంట్' అనే పత్రికను నడిపిన పాత్రికేయుడు.

ఆయన స్వయంగావ్రాసిన పుస్తకాలు పదిదాకవున్నాయి— ఆత్మకథ; డిస్కవరీ ఆఫ్ ఇండియా; గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ; ఇండియా అండ్ ది వరల్డ్; ది యూనిటీ ఆఫ్ ఇండియా; సోవియట్ రష్యా; చైనా—స్పెయిన్ అండ్ ది వార్ మొదలైనవి. ఇవన్నీ అషామాషీగా చదువుకునేవికావు; బద్ధకస్తుడు అవులిస్తూచదువుకోడానికి, కొంటెవాడు లొట్టలేసుకుంటూ అనందించుకోడానికి కాకుండా, పాఠకుని దృష్టిని కాస్త విశాలంచేసి సంస్కృతిని పెంపొందించేవి; అధునిక వర్తమానవ్యవస్థకు వజ్రాయుధంలా సీరియస్‌గావ్రాసిన గ్రంథాలవి.

స్వాతంత్ర్యసమరయోధుడుగాశ్రమించి, నిర్విరామంగా జీవించి, జాతిని జాగృతం చేసి, దేశాన్నినడిపిన నాయకుని పుత్తేజకరమైన, పీరోచితమైన జీవితంలోంచి వచ్చిన 'బై ప్రాడక్ట్స్' లాంటివి ఆయన రచనలు. అలుపెరుగని, విరామమెరుగని రాజకీయజీవితం ముళ్లపొదల్లోంచి త్వరత్వరగాతిరిగి కోసుకొన్న తాజాపూలల మాదిరిగా ఆయనరచనలు భాసిస్తాయి. క్రియాశీలమైన కర్మోదిత రాజకీయాల్లో నుంచి కాస్త వెసులుబాటుచేసుకొని కలం బట్టిన భావుకుడాయన. దేశరాజకీయాలకు తన జీవితం అంకితంకాకుండావుంటే, ఒడిదుడుకులులేకుండా కాలం మరింత ప్రశాంతంగా సాగివుండినట్లయితే ఆయన మరింత మహారచయితగా భాసించివుండేవారు, మరిన్ని పుస్తకాలు రచించివుండేవారు.

ఆత్మకథ, గ్లింప్సెస్ ఆఫ్ ది వరల్డ్ హిస్టరీ, ది డిస్కవరీ ఆఫ్ ఇండియా లాంటివి ఆయనరచనల్లో కలకాలం నిలువగలిగేవి. కవిత్వస్థాయినందుకొని గంభీరంగా, లయాత్మకంగా సాగిపోయే ఆయన వచనరచనలో యేదో వింతలలమూ, వెలుగూవుంది. స్ఫటికంలాంటి స్వచ్ఛత, పుష్పసౌరభంలాంటి సౌకుమార్యాలే ఆయన వచనశైలిలో ఒక వింత మనోహరత గుబాళిస్తుంటుంది.

ఆయన 'ఆత్మకథ'లో చిరకాలం స్మరణకొచ్చేఘట్టాలు అనేకంవున్నాయి. తండ్రి మోతీలాల్, భార్య కమల— వీళ్ళ గురించి ప్రస్తావనవచ్చినపుడు ఆయన మాటలతోగీసిన కలంచిత్రాలు మన స్మృతిపథంలో తరచు మెదలుతుండేవిధంగా యెంతోకమనీయంగా గ్రంథస్థం చేశారు. అట్లనే మహాత్మాగాంధీ, రాజా మహేంద్ర ప్రతాప్ మొదలైన నాయకులగురించిన ప్రస్తావనలు అందమైన ఫ్రటికాల్లాగ పొందుపరిచారు. ఇవన్నీ అందమైన అల్బములోఅమర్చిన చిత్రాల్లాగ గుర్తుంటాయి. అయాసంఘటనల్లోని స్ఫూర్తిని మహోవిలక్షణంగా గంభీరంగా వర్ణించారు. తండ్రి మోతీలాల్ మరణానంతరం శ్మశానంలో చితిపెట్టివస్తుంటే అంటారు— "The stars were out and shining brightly, when we returned, lonely and desolate".

భార్య కమలగురించి యెంతో దీనంగా గుండెను పట్టుకొనేవిధంగా వ్రాశారు పలుచోట్ల. ఒకచోట అంటారు: "Some times looking into her eyes I would find a stranger peeping out me. మరోచోట ...That face of hers haunted me for long..." అంటారు.

జైలుజీవితంలోని నిస్సారమైన దైన్యాన్ని, చీకటిని, దారుణత్వాన్ని గురించి చదవాలంటే నెహ్రూఆత్మకథనుచదవాలి. "జైలులో చాలావిషయాలు 'మిస్' అవుతాము. అన్నిటికంటే ముఖ్యంగా ఆడవాళ్ళగొంతుకల్నీ, పసిపిల్లల కేరింతల్నీ మిస్ అవుతాం" అనిఅంటారు ఒకచోట. ఏ సంసారి చెప్పగలడీమాటను?

జైలుకిటికీలోంచి ఆకాశంలో కదిలాడే మేఘాలనుచూసి భావావేశంతో కవితోద్వేగంతో ఎన్నో మనోహరమైనవాక్యాలు వ్రాశారు. ఆయన సౌందర్యతృష్ణనూ, మనోజ్ఞమైన శైలికీ మచ్చుతునకల్లాంటి ఘట్టాలు అనేకంవున్నాయి — వచనగేయాల్లాంటివి.

చెప్పడానికి ఏ కొంతోవుంది, శక్తివంతంగా యెట్లాచెప్పాలోతెలియక, చప్పగా యెండిపోయినచెండుల్లావుండే రాజకీయరచయితలు మనకు కోకొల్లమంది వున్నారు. మరికొందరున్నారు చమత్కారంగా మాటల్నిమలిచే మోసగాళ్లు — ఐతే వారు ఐంకిపోయిన ఆలోచనాశక్తితో, మొద్దుబారిన భావుకత్వంతో ఆడంబరాన్ని పొలకబోసేవారు. రచయితగా నెహ్రూ యెప్పుడూ ఈ కోవకు చెందినవారుకాదు. కలం చేతబట్టినప్పుడుకూడా ప్రపంచంచేత చెవియొగ్గి వినిపించేట్లు చేయగలిగేనేర్పు ఆయనరచనల్లో అపారంగావుంది. తన అమేయమైన భావుకత్వంతో పాఠకునిలో భావసంపదనురగిల్చి, వ్యక్తిత్వ పరిధిని విశాలంచేసి కాస్త విజ్ఞానాన్ని, మరికాస్త దికాసాన్ని కలిగించే నవనవోన్మేషశాలి కుండాల్సిన ప్రతిభావ్యుత్పన్నతలున్నాయి. వ్రాసే ప్రతివాక్యంలో ఒక వింతశక్తినీ, వెలుగునూ, హుందాతనాన్ని అలవర్చుకున్నాడు. చైతన్యదీలసితమైన ఒకస్ఫూర్తి, చిత్తశుద్ధి, సంస్కారప్రియత్వమూ ఆయన రచనలకు సత్యతాపూర్వకమైన అద్భుతశక్తిని ప్రసాదించాయి. వీటన్నిటికన్నా రచయితగా శ్రీ నెహ్రూ ఒక అధునికమైన సమ్యగవగాహనకల్గిన హేతువాది.

అయితే అతని దృక్పథంలో విలక్షణంగా కనబడే ఒక మౌలికత, "ఒరిజినాలిటీ", వుందని చెప్పలేము. అధునిక భారతీయ రాజకీయరచయితల్లో అలాంటి 'ఒరిజనాలిటీ' కావాలంటే గాంధీగారి రచనల్లో దొరుకుతుంది. నెహ్రూగారిరచనలు ప్రధానంగా అధునికమైన పాంఘిక దృష్టినీ, భావజాలాన్నీ స్పష్టీకరించేవి, క్రమబద్ధంగా కీర్తించేవి, ప్రగాఢంగా నొక్కి చెప్పేవి. మౌలికత కాదుగాని, సత్యత, సంస్కృతి, సౌజన్యంకలిగిన మనోహరమైన మానవవాణి ఆయనరచనల్లో అనేకచోట్ల వినపడుతుంది.

కలంద్వారా రచయితగాను, కలం లేకుండా రాజకీయజ్ఞుడుగాను నెహ్రూ యెంతో సాధించారు, ఎంతోచరిత్రను సృష్టించారు. నన్నడిగితే ఆయన కలం ద్వారా రచయితగానే యెక్కువ సాధించారు. నెహ్రూ ఒకరకంగా ప్రపంచమంతా గుర్తింపబడడానికి కారణం రచయితగాఆయనకున్న ప్రముఖమైనస్థానమే.

దేశభక్తుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా పాశ్చాత్యదేశాలకు శ్రీ నెహ్రూ యెరుకారు; తన విశ్వాసాలను, నమ్మకాలను, స్వప్నాలను పరిరక్షించి, ప్రకటించగలిగి, ప్రపంచదృష్టికి తేగలిగాయి ఆయన రచనలు. శ్రీ హెచ్. జి. వెల్స్‌ను ఒకరకంగా తలపన్నేవిధంగా ప్రపంచమానవ మహాచరిత్రను మహావిపులంగా, విశాలంగా సింహావలోకనచేస్తూ బృహత్తరమైన రచనలు చేసినవ్యక్తిగా, ఒక మవిశాలమైన అంతర్జాతీయదృక్పథంతో, అభ్యుదయాదర్శాలపట్ల అపారమైన సానుభూతితో అక్షరాభిషేకంచేసిన రచయితగా నెహ్రూ గౌరవనీయులు, స్తవనీయులు. నెహ్రూను భారతీయుడుగగాక, ఆసియావాడుగాగాక, ప్రపంచపౌరుడుగా, పూజ్యుడుగా నిలబెట్టగలిగేవి ఆయన రచనలుకూడానంటాను.

చరిత్రను అవలోకనచేశారు, చరిత్రను రచించారు, చరిత్రనుసృష్టించారు, చరితార్థులయ్యారు శ్రీ నెహ్రూ.

ఆఖరుగా ఆయన వీలునామా మనసుగురించి— తన చితాభస్మాన్ని గంగలో కలుపమనీ, విమానాలమీదనుంచి పొలాల్లో వెదజల్లమని కోరినందుకు కొందరు ఆధునికులు ఇదేమిటీచాదస్తంఅనీ, మరికొందరు ఛాందసులు ఇదేమిటీ అమంగళకరం అని అంటే అనవచ్చుకాని, నాకుమాత్రం ఆయన వీలునామా ఒక మహాకావ్యఖండిక లాగుంది. అరబ్‌కవి ఖలీల్ జిబ్రాన్‌గారి 'మరణసౌందర్యం' అనే బృహత్తరగేయం జ్ఞాపకానికొచ్చింది.

అంతేకాదు తన నాటకాలతో ప్రపంచాన్ని పొకవూపువూపిన బెర్నార్డ్‌షా కూడా దాదాపు యిదే కోర్కెను కోరాడు తన వీలునామాలో. ఆయనకూడా తన భార్య చితాభస్మాన్ని వాక పేటికలో భద్రపరుచుకొన్నవాడే. తన చితాభస్మాన్ని తన సతీమణి చితాభస్మంతో కలిపి తన గృహాంగణమందుండే తోటలో చల్లమని సూచించాడు. ఆ తోటంటే అయనకంత మక్కువ.

అట్లనే 15 వ శతాబ్దపు బహుగ్రంథకర్త, సంస్కృత పండితుడు అయిన అప్పయ్య దీక్షితులు తన చితాభస్మాన్ని నటరాజనగరమైన చిదంబరం వీధుల్లో చల్లించమని తన శిష్యులకు అదేశించాడు. నటరాజ దర్శనాగితైవచ్చే భక్తప్రియుల పాదధూళితో తానూ కలిసిపోవాలని ఆయన తహతహ కాబోలు.

—బండి గోపాలరెడ్డి

అగ్నిప్రజ్వలనం

(4 వ పేజీ కొరవ)

పంపించివేసి, వారివుపయోగం తగినంతగా రాష్ట్రానికి లభించకుండాచేస్తారు. ఇందువల్ల శాంతిభద్రతలకు నిజంగా పరీక్ష ఏర్పడినప్పుడు పోలీసుసిబ్బంది ఘోరంగా దెబ్బతింటుంది. విజయవాడలోను అంతే, అసలు మామూలుగానే అక్కడ అరాచకం, గూండారాజ్యం విలయతాండవం చేస్తూవుంటాయి.

ముఖ్యమంత్రిగారు ఒక జిల్లాజడ్జిద్వారా స్వతంత్రమైన విచారణ విజయవాడ దుర్ఘటనలపై జరిపిస్తే, ముందు శ్రద్ధ వహించవలసిన కొన్ని సత్యాలు వెల్లడి కాగలవు.

పంచాంగం

వర్షం

జూన్ 21 తేదిమొదలు 30 తేదిలోగా వర్షం కురవవలసిన సామాన్యయోగము.

ప్రాగ్దిశ శుక్రోదయము

జూన్ 25 తేదీ తూర్పుదిశ శుక్రోదయము, వృష్టియోగము

ఆర్ద్రకార్తె

జూన్ 21 తేదిరాత్రి గం. 8-16 లకు ఆర్ద్రకార్తె, మకర జలరాశి ప్రవేశం, వర్షం కలదు.

ఏరువాక పూర్ణిమ

తే 24-6-1964 ది సాయంత్రం 5 గంటలు మొదలు గం. 5-30 ని. లో వృషభ పూజ ఏరువాకచేయుట అమృత సర్వంబురిని అధికపంటలు పండును.

గ్రస్తాస్తమయ సంపూర్ణ చంద్రగ్రహణము

తే 24-6-1964 ది రాత్రి చతుర్థయామే కేతు గ్రాస్యోదిత గ్రస్తాస్తమయ సోమోపరాగము. తెల్లవారుజామున గం. 3-57 నిముషలకు గ్రహణమువట్టి 25-6-1964 తేది ఉదయం గం. 7-38 నిముషములకు విడుచును. జూన్ 24 తేది పగలు భోజన తిథులు చేయవచ్చును రాత్రి 7 గంటలలోగా భోజనముచేయవలెను. జూన్ 25 తేది భోజన తిథులు రాత్రి శుద్ధ బింబ దర్శనమైన తర్వాత చేయవలెను.

జూన్‌నెల తిథులు

20 శని	ఏకాదశి	రా. 10-15	వ.కు
21 ఆది	ద్వాదశి	రా. 11-39	,,
22 సోమ	త్రయోదశి	రా. 1-16	,,
23 మంగళ	చతుర్దశి	రా. 3-26	,,
24 బుధ	పూర్ణిమ	తె. 4-46	,,
25 గురు	బహుళ పాడ్యమి పూర్తి.		
26 శుక్ర	బహుళ పాడ్యమి	ఉ. 6-33	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కొత్తమనుషుల 'తేనెమనసులు'

బాబు మూవీస్‌వారి సాహసోపేతమైన నూత్న ప్రయోగం

మా హైదరాబాదు
సినీ విలేఖరి
'శ్రీ కృష్ణకోలా'

"వెండితెరపై కొత్తముఖాలు కనబడాలో" అని నినాదాలు చేసేవారికి బాబూ మూవీస్‌వారు (మూగమనసులు చిత్రనిర్మాతలు) అత్యంత ప్రియమైనవారైపోయారు. తెలుగు చలనచిత్రరంగంలో సాహసించి ఒక నూతన ప్రయోగంగా - వారు తీయబోతున్న 'తేనెమనసులు' చిత్రంలో అందరూ కొత్తనటీనటుల్నే 12 మందిని ఎన్నికచేశారు. ఈ నరికొత్త నటీనటుల్ని - ఆంధ్రదేశంనుండి వచ్చిన దాదాపు 4000 దరఖాస్తుల్లోంచి - ఎన్నుకొన్నారు ఈ 10 తేదిన సారథీ స్టూడియోలో షూటింగ్ ప్రారంభమైంది. తొలిషూటింగ్‌లో కొత్త తారలు సుకన్య, సంధ్యారాణి, కృష్ణ, రాంమోహన్‌లు పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని మూడునెల్లలోనే పూర్తిచేయాలని నిర్మాతలు సంకల్పిస్తున్నారట. ఈ చిత్రానికి శ్రీ ఆదుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత సి. సుందరం; రచన ముళ్ళపూడి వెంకటరమణ; సంగీతం మహదేవన్; దాదాపు టెక్నీషియన్‌లందరూ "మూగమనసులు" లోనివారే.

డాక్టరు చక్రవర్తి షూటింగ్ సమాప్తి

అన్నపూర్ణావారి 'డాక్టరు చక్రవర్తి' షూటింగ్ మొన్న 12 తేది సారథి స్టూడియోలో జరిగిన "గ్రూప్ డ్యాన్స్"తో పరిసమాప్తమైందని దర్శకులు శ్రీ ఆదుర్తి తెలియజేసారు. 8 జంటలు పాల్గొన్న యీ నృత్యం మయూర నృత్యంలా కోలాహలంగా వుండింది. నృత్యదర్శకులు శ్రీ హీరాలాల్ దీన్ని చిత్రీకరించారు. చిత్రం ఎప్పుడు విడుదలవుతుందని ప్రశ్నించగా - ఇంకా చిత్రంలో కొన్నిభాగాలు సెన్సార్ జరగాల్సివుందని, ఆ తర్వాత కాపీలు తీయాలని శ్రీ ఆదుర్తి చెప్పారు.

స్టుడియోల నిర్మాణానికి డజన్లకుపైగా దరఖాస్తులు

రాష్ట్రప్రభుత్వం యివ్వనున్న 5 లక్షల రూపాయల నప్పిడి తదితర సౌకర్యాలను పురస్కరించుకొని రాజధానిలో స్టుడియోలు నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వానికి అనేక దరఖాస్తులొచ్చాయి. మరికొందరు యింకా భోగట్టాలను సేకరిస్తున్నారు. మరికొందరు రాజధాని పరిసర ప్రాంతాల్లో అనువైన స్థలసేకరణకు గాలిస్తున్నారు. ప్రభుత్వంయిచ్చే రు. 50 వేల నప్పిడీకోసమై దాదాపు 30 మంది నిర్మాతలు ముందంజ వేస్తున్నట్లు తెలుస్తున్నది. వీరిలో బొంబయికి చెందిన శాంతారాం, అద్వానీ, సొహరాబ్ మోడికూడా వున్నారట. రాష్ట్ర సమాచార శాఖవారు ఈ దరఖాస్తులను అంగీకరించేందుకై కొన్ని నిబంధనలను రూపొందిస్తున్నాది.



'పీటలమీద పెండ్లి' లో కృష్ణకుమారి

సారథిలో మరాఠీ చిత్రం

తెలుగుచిత్రం 'పదూ-కోదూ' ఆధారంగా మరాఠీలో శ్రీ జి. డి. మధూల్కర్ దర్శకత్వం క్రింద నిర్మించబడుతున్నది.

దాదాపు 4 రీళ్లు పూర్తిఅయింది. కామినీ కదం, కాశీనాథ్ ముఖ్యభూమికలు నిర్వహిస్తున్నారు. హిందీ సంగీత దర్శకులు సి. రామచంద్ర దీనికి సంగీతాన్ని సమకూర్చడమేకాకుండా ఒక ముఖ్యపాత్ర (గుమ్మడి వహించిన పాత్రను) నిర్వహిస్తున్నారుకూడా. తెలుగుగాయని శ్రీమతి సుశీల ఈ చిత్రంలో కొన్నిపాటలుకూడా పాడగలదట. నిర్మాత శ్రీ బాలుల్లా ఈ చిత్రాన్ని త్వరలో విడుదలచేయాలని కృషి చేస్తున్నారు.

శ్రీనిలయం పిక్చర్సు ప్రొడక్షన్ నెం. 1.

శ్రీ నిలయం ప్రొడక్షన్ నెం. 1. ఇంతవరకు 8 రీళ్లు పూర్తిఅయింది. 6 పాటలు, 2 పద్యాలు రికార్డు చేశారు. యిందులో కాంతారావు, చలం, వాసంతి, శారద, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య నటిస్తున్నారు. దర్శకత్వం:బి. విజయారెడ్డి; సంగీతం: నిత్యానందం; సంభాషణలు: పీటూరి; నిర్మాత: బి. యస్. రాయుడు.

నాలుగవ ప్రణాళికలో ఫిలిం టెక్నాలజీ ఇన్స్‌స్టిట్యూట్

ఫిలిం టెక్నాలజీ ఇన్స్‌స్టిట్యూట్ హైదరాబాదులో నాలుగవ ప్రణాళికా కాలంలో ఫిలిం టెక్నాలజీ ఇన్స్‌స్టిట్యూట్ యేర్పాటు కాగలదని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు తెలియజేశారు. నగరంలో కేంద్రం ఏర్పరిస్తుందట. ఎడిటింగ్, సౌండ్, కెమరాతోసహా ఫిలింటెక్నాలజీకి సంబంధించిన అన్ని శాఖలలో యీ సంస్థ శిక్షణ గరుపుతుందట. మనకున్న కొద్దిపాటి పరిశ్రమల్లో రాష్ట్రప్రభుత్వం సినిమా పరిశ్రమను కీలక పరిశ్రమగా గుర్తించి దాని అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో హైద్రాబాద్‌లో ఈ టెక్నాలజీ సంస్థ నెలకొల్పబడటం సంతోషించదగ్గ విషయం.

ప్రశ్నోత్తరావళి

బి. స్వరాజ్యం, నెల్లూరు.

ప్ర: 'జక్కన్న'లోని రంగులవలన అందాల సరోజాదేవి సహజలావణ్యం కొంత చెల్లుతిన్నది. అంతేగాక అతి మనోహర మనోజ్ఞాలముతై వెలుగొందే బేలూరు దేవాలయశిల్పసౌందర్యములను చూచిన యీ కన్నులతో ఆ శిల్పకళామతల్లిని సృజించిన యీ నాగేశ్వరరావును చూడగా అంతటి కళాప్రతిభ మూర్తీభవించినట్లు తోచుటలేదు. ఆ శిల్పిసామ్రాట్టుకు, ఈ నటసామ్రాట్టుకు పొత్తుకుదరలేదంటానునేను. మరి మీరో?

జ: కలర్ ఫోటోగ్రఫీ బాగుండనందువల్ల అలాగేవుంది! బేలూరు శిల్పాలను మలచిండి జక్కన్న అయితే, చిత్రంలో ఆ వేషంలోని నాగేశ్వరరావు చెక్కుతున్నట్లు కనిపించినా, తయారుచేసింది గాదర్శకులాకుడు శేఖర్.

వెంకటశేషయ్య, నెల్లూరు.

ప్ర: "అమరశిల్పి జక్కన్న"లో మలచిన శిల్పములోనికి కప్ప యెట్లు ప్రవేశించినదో, శిలమధ్య దానికి ఊపిరెట్లాడి జీవించినదో, అంత దూరమునుండి చూచిన జక్కన్నకాటుకు శిల్పములోని ఆ మండూకమందిరమునెట్లు పరిశీలించి తెలిసికొనగలిగినాడో విచిత్రంగా వున్నది. మీకిది సహజంగాతోచినదా?

జ: మీకు వచ్చిన సంశయాలన్నీ సకారణమైనవే. దర్శకుడు చిత్రంలో దానిని సక్రమంగా స్ఫురింపచేయలేదు.

పి. వెంకురెడ్డి, కొమరిక.

ప్ర: ఇప్పటివరకు "అమరశిల్పి జక్కన్న" నిర్మాత బి. యస్. రంగా, "కర్ణ" నిర్మాత బి. ఆర్. పంతులు వీరిద్దరిలో ఎవరెక్కువ ఖర్చుచేసుకొన్నారు? పెట్టుబడి ఎవరిదెక్కువ?

జ: వ్యాపార మెళకువలు తెలుసుకున్న వ్యక్తి రంగా! ఆయనదగ్గరే యెక్కువ ఖర్చు వుంటుంది.

యం. కృష్ణసింగ్, గుంటూరు.

ప్ర: ప్రస్తుతం గీతాంజలి ఏ సినిమాలో నటించుచున్నది? ఆమె అడ్రసు తెలుపవలెను.

జ: గీతాంజలి ఎన్నో సినిమాల్లో నటించటమేకాదు, 'పాదుకా పట్టాభిషేకం' చిత్రాన్ని హిందీలో నిర్మించి, తాను సీతగాను, మహిపాల్ రాముడుగానూ నటించే ప్రయత్నాల్లో వున్నదికూడా!

రమణారెడ్డి, అన్నారెడ్డిపాళెం.

ప్ర: ఏప్రిల్ 1వ తేది వెలువడిన 'పటన' పత్రికలో హైదరాబాదు చలనచిత్ర పరిశ్రమపై శ్రీ రామారావుగారు వెలిబుచ్చిన అభిప్రాయముపై మీ వ్యాఖ్య ఏమిటో తెలుపగోరుచున్నాను.

జ: రామారావుగారు వ్రాసినట్లుగా, నాగేశ్వరరావు ప్రచారం చేసివుంటే, రామారావుగారి ప్యానంతో పూర్తిగా ఏకీభవిస్తాము. అయినా రెండు పార్టీలు దీకొంటున్నది. మధ్యలో మన మెందుకు!

కోదండరామరెడ్డి, కొత్తపాళెం.

ప్ర: నాగేశ్వరరావుగారు అమెరికా వెళ్ళుతూ ఆయన సతీమణిని తీసుకపోలేదని విన్నాను. కారణమేమిటి?

జ: సతీమణిని తీసుకవెళ్ళాలంటే, ఆయన స్వంతఖర్చుతోనే తీసుకువెళ్ళాలి. అయినా ప్రభుత్వఅతిథిగా వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్ళటమే యుక్తం.

పి. సుధాకరరావు, ఆల్లూరు.

ప్ర. బాలాజీనాలక్రిందట ఒక పేపరులో సత్తెకాలపు సత్తెయ్య అను చిత్రం వేసినారు. ఆ చిత్రమును ముగించినారా? లేక విడుదలచేసారా?

జ: ఈకాలంలో సత్తెయ్యలకు తావులేదు. ఆ చిత్రం అసలు ప్రారంభమేకాలేదు.

రామారావు, పామూరు.

ప్ర: 17-4-64 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో రామారావు "రామకృష్ణ" పేరిట హైదరాబాదులో 70 మి. మీ. తెరగల థియేటర్ కట్టిస్తారని వ్రాసియున్నారే, 70 మి. మీ. అంటే 7 సెం. మీ. తెరగల థియేటరేనా లేక వేరే ఏమైనా అర్థంవుందా?

జ: మామూలుగా మీరుచూచే సినిమా తెరలన్నీ 35 మి. మీ. అదిగాక ఇప్పుడు సినిమాస్కోపు తెరలు వచ్చినవి. అదిగాక 70 మి. మీ. చిత్రాలుకూడా విదేశాలనుండి వస్తున్నవి. వాటినికూడా ప్రదర్శించేందుకు అనువుగా యిప్పుడు కొన్ని కేంద్రాలలో ఆ తెరలనుకూడా నిర్మిస్తున్నారు.

ఇ. సింగయ్య, పలుకూరు.

ప్ర: కృష్ణకుమారి, సావిత్రి, రామారావు, నాగేశ్వరరావులలో ఎవరితో యెక్కువ చిత్రాలలో కలిసి నటించారు?

జ: రామారావు పిక్చర్సులోనే ఎక్కువగా నటించారు.

జి. శ్రీనివాసులు, చేజర్ల.

ప్ర: అన్నపూర్ణావారి "డాక్టరు చక్రవర్తి" ఎప్పుడు విడుదలవుతుంది?

జ: ఈనెలాఖరులో వుండవచ్చు.

రవీంద్ర, దొనకొండ.

ప్ర: యన్. టి. రామారావుగారికి "నటసామ్రాట్" బిరుదుపై వ్యామోహం లేదని ఇదివరలో వ్రాసిరి. కేవలం వ్యామోహమున్నంత మాత్రాన ఆ బిరుదునిచ్చేదెవరండి?

జ: ఎవరూ యివ్వకపోతే, యిప్పించుకొనేట్లు చేసుకుంటారు - వ్యామోహం అనేది వుంటే!

—కొరవ 10వ పేజీలో

HOW HOT IT IS!
BUY
GANESH
DELITE FANS
Authorised Dealers:
General Radio Co.,
Nellore.
Srinivasa Engineering Co.,
Nellore.
Murali Radio Co.,
Gudur.
THE GANESH FLOUR
MILLS CO., LTD.,
Samarangam Chowk,
VIJAYAWADA-1

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
I. A. No. 131 of 1964.
Scs. No. 21 of 1964.
రాజా భోయన్నశెట్టి —వాది-పిటిషనరు.
కాశీశ సుబ్బయ్య-ప్రతివాది-రెస్పాండెంటు
యీ నెంబరున వాది తప్పిదముక్రింద త్రోసివేసిన దావాను తిరిగి ఫైలులోకి తీసుకొనిరావలసినదిగా వాదికోరి పిటిషను పెట్టినందుకు ప్రతివాదికి నోటీసు నిమిత్తం 3-7-1964 తేదికి వాయిదావేసియున్నది. అందువిషయంలో ప్రతివాదికిగల ఆక్షేపణ వాయిదారోజు పగలు 10 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను
—అల్లాడి సుబ్రహ్మణ్యం,
వాది అడ్వకేటు.

శూలహరిణి



పరిణామ శూలలకు (లేక) కడుపునొప్పులకు.
వ్యాధిలక్షణము:- గర్భకోశములోను; వెన్నముకయందును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులితేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడాపుప్పు సేవించివున్ననూ బాగుఅగును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 20/-. రు. 5/- అడ్వాన్సు పంపాలె.
పి. సుబ్రహ్మణ్యం.
అనుభవ వైద్యశాల,
ఫోన్ : 71. నెల్లూరు-2.

నెర్వోటాల్
నరముల బలహీనత -
- రక్తపుపోటుకు
బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిద్రలేమి, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లుతిమ్మిరులు, తలతిరుగుట, పాలుమారిక, కాళ్లు, చేతుల మంటలు, తిమ్మిరులు, చెవిలో హోరు, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నివారించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీనికి మించిన ఔషధము మరొకటి లేదు. 8 డా॥ సీసా 5-75 న.పై.
ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ
బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.

పండిత జవహర్ జీ-కవుల జోహార్లు

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట—నెల్లూరు.

పక్షవాతము - తిమ్మెర్లు -
మధుమేహములను
గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రతించండి.
వైద్యవిశారద - కవిరాజ్
శాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతస్పెషలిస్టు
శాకర్లవారివీధి—నెల్లూరు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

So. No. 31 of 1964.

గోష్టు వెంగయ్య ... —వాది.

(1) కన్నెట్టి కొండయ్య } —ప్రతివాదులు.
(2) చినకొండయ్య }

1, 2 ప్రతివాదులకు తెల్పునది ఏమనగా:- పై నెంబరులో వాది, మీపైన ప్రోనోటు పైన రూ. 480/- లు రాబట్టు కొనుటకు దావాచేసివున్నాడు. మీకేమైనా ఆక్షేపణ వున్నయెడల వాయిదా 29-6-64 తేదిన పై కోర్టుయెడుట హాజరై తెల్పుకోవలెను.

—వి. శ్రీనివాసరావు - వాదివకీలు.

బందరు సబ్ కోర్టులో

So. 2 of 63. E. P. 223 of 63.

ముండూరి శ్రీఅంజనేయులు—డిక్రీహోల్డరు

పూర కిష్ణమూర్తి —జెడ్జిమెంటుడెటరు.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టువారివలన 27-7-64 తేదిన పగలు 10 గం॥ లగాయతు వేలము వేయబడును.

కృష్ణా డి॥ బం ట ుమిల్లి సబు డి॥ వారి ఋలాకా, చినపాండ్రాక గ్రామంలో జెడ్జిమెంటు డెటరుకు సంపూర్ణ స్వాధీనహక్కు చిత్తములు కలిగినటువంటిన్ని ఇప్పటియు నటువంటిన్ని వేలంకావలసిన ఆస్తివివరం:

R. S. నె. 99/8 కు, యు 0-61 న్ను సేరివల్లం శిస్తు రూ. 17/- లు. కోర్టువారి కిమ్మతు రూ. 1500/- లు.

[తూ] ముత్యాల వీరవెంకటేశ్వరరావు భూమి [ద] మురుగుకాల్వ [ప] ముత్యాల వీరరాఘవయ్య భూమి [ఉ] పొలెంటి అబ్దుల్ ఖాదర్ సాహెబుభూమి. యీ హద్దుల మధ్య యు 0-61 న్ను సేరివల్లం భూమి. కోర్టువారికిమ్మతు రూ. 1500/- లు.

షరా:- ఇ. సి. దాఖలా అన్యాక్రాంత ములు లేవు.

—కె. వి. కె. గురునాథం వాదిఅడ్వకేటు.



శ్రీ మల్లెమాల సుందరరామిరెడ్డి

గగనవాణి వెలిసె గద్గద కంఠియై
శాంతిదూత, భరతజాతినేత
కర్మయోగి, విశ్వకల్యాణ సంధాత
జవహరమరపురికి జనియెననుచు.

కట్టా! యుద్ధపిశాచవార్త! త్రుటిలో
గాఢాంధకారమ్మునన్
గొట్టాడెన్ జగమెల్ల, తల్లడిలుచున్
గొంతొక్కపై జంతువుల్
పిట్టల్ పోరున నేడ్చె, మారుతము స్తం
భించెన్, దలద్వీపులై
కట్టల్ త్రెంచుకపాటె, వనజలముల్,
బ్రహ్మాండాంతరాళమ్ములన్.

మేరునమాన గభీరుని
భారత రత్నమును దీనబంధుని దివిపై
కేరిచి నివ్వెంటించిన
నోరదురంతమునయమునగొల్లునవగవె

అతడు కారణజన్ముం
డాతడు యావత్ప్రపంచపతి నేతలలో
పూతచరిత్రుడు, మానవ
జాతికె తలమానికమ్ము జహ్వరుతలవన్.

★

శ్రీ ఏ. రాజగోపాలరావు

పోవా నెహ్రూజీ! యింక వల్కవుకదా!
అన్నా! భవన్మానవమున్
మా నేత్రాలిక కానలేవుకద! యు
ష్మద్దేశమున్ నీవజన్
నీ నిస్తిద్ర నిశాంత కాంతి విలస
న్నేత్రద్వయంబుజూచి దే
శానీకంబుల మిన్నదైవెలయ నా
శాసింపు మెల్లప్పుడున్

పూత త్యాగమునందు కర్ణుని, మహా
బుద్ధి ప్రభావాప్తి ని
ఖ్యాతింజెందిన దేవమంత్రిని, మనో
జ్ఞాకారమందున్మరున్,
స్వాతంత్ర్యప్రదసత్ప్రతాపగరిమన్
పార్థుం దలపించి మా
చేతోమోదముగూర్చినాడవు, మని
షీ! యింక కాన్పింతువో!

భరతమవేదముల్ భరత
ధారుణినుండి తొలంగజేయగా
నిరతము సప్రమత్తత న
నేక విధానములన్ రచించుచున్
అరయ ప్రజాప్రభుత్వ హృద
యాంతరమందు వసించుదీప్తియై
వరగితివయ్య నీకు సరి
వచ్చు మనుండిక పుట్టబోవునే?

నెహ్రూజీ! నీశక్తి నిండార మముబొచ్చి
ఈ మహోత్సవ్ర రక్షింపుగాత!
నాయకాగ్రణి! భవన్మహిత సేవాసక్తి
ఈ మాహృదులను రంజింపుగాత!
అగణితగుణ! భవత్త్యాగ మాదర్శమై
ఈదేశకీర్తి శోభింపుగాత!
శాంతిప్రియా! నీ విశాల సహృదయత
ఈ జగద్ధితము గల్గింపుగాత!

ఓ నవయుగ వైతాళికా! మాననీయ!
త్వదనురాగ రసాన్విత భవ్యదృష్టి
భరతభూమిపై నిరతము బరగుచుండ
ప్రణుతిగాంచిన శ్రీరామరక్ష యగుత!

★

శ్రీ గండికోట ఉమామహేశ్వరరావు

నాటి స్వాతంత్ర్య విప్లవ నాయకుండ
జగతి పూజ్యుండవే నీవు జనులవిడి
పోతివా వీరశేఖర! పూజలంది
యివియె గొనుమ శ్రద్ధాంజలుల్ హృదయమందు.

★

శ్రీ నేతి శివరామశర్మ

అందుకొనుమయ్య నీవు మావందనముల
మీరు జూపినమార్గాన మేమునడుత
శాంతిసౌభాగ్యముల జాతి సమత మెలగ
నేర్పినాడవు మేమెల్ల నీతిమెలగ.

★

శ్రీ పెనుబోలు వెంకరెడ్డి

భారతీయాత్మ తానొక్క భవ్యమూర్తి
కనుల మరుగయ్యె కాని యుగాంతరాల
చెక్కు చెదరని చరితార్థ జీవితమ్ము
గుర్తువడినది మానవు గుండెపైన

★

శ్రీ ఆముదాల సుబ్బరాయులు

అవతారమూర్తి భారత
జవరాలి ప్రియంపుపంట జగతిపతులచే
యవిరళ సంస్తుతులందిన
జవహర్నాయక దివికేటు
చనితివా యకటా!

సరులకు సర్వధర్మముల
సవ్యపథంబున బోధచేయగా
నరవరజన్మమెత్తి సవ
నాగరికత్వము సత్యదీక్షయున్
పరమసమత్వమున్ కరుణ
భవ్య సుశీలత శివల్ల సు
స్థిర సమరైక భూరుహము
చేసరజేసితివయ్య నెహ్రూజీ.

★

శ్రీ సురభి నరసింహం

పరమపదము నొందితివా! పండితనెహ్రూ!
భవతావని శోకమొంద జవహరునెహ్రూ!
భరతనేతవై ప్రభుతను, నెలపితివేప్రీతిని,
శాంతిదూతవై జగతిని, బాటితివేమైత్రిని॥
నీదుమరణవార్త వినిన నిఖిలజనులునేడ్చిరి
మారుమాట పలుకలేక
మనసులంచె కుమిలిరి॥
అరిపోయె నొక్కజ్యోతి
అలముకొనియె చీకటి
మారిపోయెలోకరీతి
మారుమాటలేమిటి?
దానవతను పరిమార్చెడి
మానవతయె నీయది॥
దరహాసము చిందించెడు
విరిహృదయమె నీయది॥
మందిమనసు పెంచి, అందు
మల్లెలనే నింపినావు
వాటితావులే జగతిని
వరలునట్లు జేసినావు॥
అరిగితివా దివిజపురికి
అమరవతికి తోడుగా
అటనుండియు మాతృభూమి
కాత్మశక్తి నొసగుమా!
కాంగ్రెసుకే జీవితమును
కానుకగా నొసగితివే!
కఠినాత్ములనైనకాని
కనుచూపున నిలిపితివే!
మైత్రికలిగి మెలగుటయే
మానవతకు నష్టట!
అనుచునీవు చూపితివే అదరించి శుభమతి!
ప్రతిహ్రాయము పరితపించె
ప్రియనాయకు కోల్పడి
ఆశివిమాడ పిడికలే అరమించె హైండీ,
పక్షిమనస్సు, పరవయస్సు,
పలుకుసులే శిథిలవచస్సు,
పరులకైన సినామము,
తరలించును హృది తమస్సు॥
మరపురాని సిరూపము,
మరుపలేని సిత్యాగము
తరతరాల చరితలందు
వరలునింక ఉజ్జ్వలమై॥
అందుకొనుము! అమరమూర్తి!
అశ్రువులకు గీతిని,
అమరమగుత! నీయశస్సు,
అక్షార్పణ జ్యోతిని॥

★

శ్రీ దువ్వూరి రామలింగారెడ్డి

నీ కతంబున భరతదేశము
నిఖిలసీమల వన్నె కెక్కదే?
నీ కతంబున భారతీయులు
నిండుకీర్తిని గాంచరే?
తావకాదర్శములె నీ ప్రతి
భావిశేషంబులను తెల్పవ?
నీకుశత్రువు లెవరులేరని
నీదుమరణమే చాటదా?
మానవతయే నీకుదైవము;
మంచితనమే నీకు పెన్నిధి;
ఈ విశాలప్రపంచమే నీ
దేవళము శ్రీ నెహ్రూజీ!

★

శ్రీ కన్నెకంటి ప్రభాకరశాస్త్రి

భారతదేశమే మీరుగా
మీరే భరతావనిగా
మీ ప్రతిరక్తబిందువునూ
మాకొరకు వెచ్చించారు.
మాకు మానవత్వంనేర్పారు.
భ్రాంతిని పోద్రోలారు.
క్రాంతినీ-శాంతినీ ప్రసాదించారు.
అప్రతిష్ఠాపితమైన
మీ దరహాసం మాకికేదీ?
అందుకే దిక్కులేనిదీపంలం
ఉన్నది ఢిల్లీలోఅయినా
నివశించింది మా ఉల్లంలో...
మా కన్నీటిని తుడిచేదెవరూ!
కరుణామృతాన్ని చిలికేదెవరూ!
అమరరహో పండిట్‌జీ!
అమరరహో!

ప్రశ్నోత్తరావళి

(10వ పేజీ తరువాయి)

కె. కృష్ణారెడ్డి, కావలి.

ప్ర: కొంగర జగ్గయ్యగారు మకాము హైదరాబాద్ మారుస్తున్నారని విన్నాను. అది ఎంతవరకు నిజం?

జ: హైదరాబాద్ షూటింగులకు వెళ్ళి అక్కడి మంత్రుల సమక్షంలో ఒక్కొక్కరు ఎన్నెన్నో అంటారు! అదంతా తాత్కాలికోద్రేకం. జగ్గయ్యగారు త్వరపడి అపని చేయరు.

పల్లెబోయిన శేషయ్య, కావలి.

ప్ర: 'ఆత్మబలం' పిక్చరులో నాగేశ్వరరావు, బి. సరోజదేవిల పాటేన్ను కొన్ని కట్ చేసారట నిజమేనా?

జ: కొన్ని సెన్సార్ కట్‌చేస్తే, మరి కొన్నింటిని నిర్మాతలే తీసేసుకున్నారు.

ఆర్. డి. ప్రసాద్, కావలి.

ప్ర: సమారి జమున లోగడ ఒక పత్రికలో హైదరాబాద్ సెంట్రల్ సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరుగానున్న తన మేనమామను పెండ్లి చేసుకుంటానని ప్రకటించింది. కాని అలా జరుగలేదు. కారణం?

జ: అవివాహంమాట ఎట్లావున్నా, త్వరలో ఒక వున్నత కుటుంబీకుణ్ణి పెళ్ళిచేసుకోబోతుంది! ఆమె సినిమా జీవితానికి కూడా స్వస్తి చెప్తుంది...అయితే ఎప్పటినుంచో అనిమాత్రం యిప్పటినుంచి అడగవద్దు...

రాఘవేంద్రరావు, నెల్లూరు.

ప్ర: కైలాసమ బ్బ నిర్మించిన సంస్థపేది? దానిలోని హీరో హీరోయినులెవరు?

జ: భరణివారు నిర్మించారు. నాగేశ్వరరావు, భానుమతి నాయికా నాయకులు.

టంకసాల రాజారావు, నెల్లూరు.

ప్ర: 'అమరశిల్పి జక్కన్న'లో చూపించిన "బేలూరి"-దేవాలయము ఎక్కడిదో తెలుపుతారా? ఆ దేవాలయములోని విష్ణు ప్రతిమను చెక్కిన జక్కన్న ఆ ప్రతిమను విష్ణు సాంప్రదాయానికి విరుద్ధంగా చెక్కాడా! (అనగా విష్ణు చక్రాలు కుడి, ఎడమలు తారుమారు చేసారు) లేక కళాదర్శకుడు నిర్మించిన శిల్పమా?

జ: కర్నాటక రాష్ట్రంలోని బేలూరులో ఉన్నది. చిత్రంలో జక్కన్న చెక్కిన శిల్పాలు, కళాదర్శకుడు తయారు చేసినవే కాబట్టి, పొరపాట్లు ఉండటం సహజం.

కె. మోహన్, సిద్ధిపురం,

ప్ర: అమెరికాకు తొలుత ఎన్. టి. రామారావుగార్ని ఆహ్వానించారని నా మిత్రుడూ, కాదు నాగేశ్వరరావునని నేనూ—మరి ఏది కరెక్టు?

జ: ఆహ్వానించింది నాగేశ్వరరావునే!

కనుపర్తి పాపయ్య, పెద్దపవని.

ప్ర: "గొల్లభామ" సినిమాను గురించి యాదవసంఘమువారు ఆక్షేపణ తెలుపుచున్నారుకదా! పేరు "గొల్లభామ" అని వుండకూడదనా? లేక యాదవులనుగురించి అసభ్యకరమైన దృశ్యములు వున్నవనా?

జ: యాదవసంఘంవారి అభ్యంతరం 'గొల్ల' శబ్దానికి మాత్రమే.

రాధాకృష్ణారెడ్డి, కామిరెడ్డిపాడు

ప్ర: బి. ఎస్. రంగా నిర్మించిన "తెనాలి రామకృష్ణ", "అమరశిల్పి జక్కన్న" చిత్రాలకు మన దేశాధ్యక్షులు రజతపతకములు ఎందుకు బహుమానమిచ్చారు? పాటలలో మాటలలో "లవకుశ"ను మించినవా అవి...?

జ: 'జక్కన్న'కు రజతపతకం ఇవ్వలేదు. ఆ పతకాన్ని పొందినది 'లవకుశ' చిత్రమే! అమరశిల్పి జక్కన్నకు యోగ్యతాపత్రం మాత్రమే వచ్చింది.

అ. శేషగిరిరావు, కోరమండల్

ప్ర: శ్రీ రాజేశ్వరరావుగార్కి 'సంగీత సామ్రాట్' అన్న బిరుదునిచ్చారట. కాని, ఆయన సంగీతం ఈమధ్య వచ్చిన చిత్రాలలో రాణించలేదు; పాత చిత్రాలలోని వరుసలే జ్ఞాపకానికి వస్తున్నాయి అవి వింటుంటే. దీనికి మీరేమంటారు?

జ: రాజేశ్వరరావు విద్వాంసుడే. కాని ఆయన్ని కూర్చోబెట్టి పనిచేయించు కోటంలోనే ఉన్నది! ప్రొడ్యూసర్ శ్రద్ధతీసుకుంటే ఆయన సంగీతం మారుతుంటుంది.

సాంబశివరావు, గుంటూరు.

ప్ర: అమెరికా వెళ్ళిన అక్కినేని అక్కడ తన ప్రసంగాలలో అచ్చట వారిని, వారి దేశమును పొగడుచు, తనగురించి గొప్పగ చెప్పుకొనుచు భారత పౌరులను చిన్నబుచ్చుట జరుగుచున్నది. ఇది నమంజసమంటారా?

జ: నాగేశ్వరరావు అమెరికావారిని పొగడవచ్చు, అది ధర్మం. అంతేకాని-ఆయన మనదేశాన్ని కించపరుస్తూ ఏమీ మాట్లాడలేదే! మనకన్నావారు కొన్నింటిలో గొప్పవారైనప్పుడు అంగీకరించటంలో తప్పేముంది?

ప్ర: ప్రభుత్వము సబ్సిడీ (75,000 రూపాయలు) కంటే టాప్ తారలు సహకరిస్తే నిర్మాతకు లక్ష రూపాయలు ఆదాయం అని ఇటీవల ఒక ప్రముఖ తెలుగుసినీపత్రిక విమర్శించింది. దీనిపై మీ వ్యాఖ్య?

జ: అది అక్షరాలా నిజం! కాని వారు తగ్గించుకునేదిపోయి పెంచారు. అదీ విచిత్రం!

★ లోకవృత్తం ★

(3 వ పేజీ తరువాయి)

వైఖరిని విశదీకరించినవి.

సామ్రాజ్యవాద శకంలోనుంచి, ఈ రాజ్యాలకువచ్చిన పీడాకారమిది. సామ్రాజ్య వాదాన్ని ఇది హర్షించదు. నూత్న ప్రజా స్వామికాలకు ప్రోత్సాహం కలిగించవలె నని ఇది ముందుకువస్తున్నది. కాని, పాత రాజకీయాలు త్వరగా మారిపోవు.

ఇదెట్లావున్నా, స్వతంత్ర ఆఫ్రికా ఈ విధంగా ద. ఆఫ్రికా జాత్యహంకారానికి వినాశకాలం వచ్చిందని తెలియజేసిందను కోండి.

• • •

ఈజిప్టునియంత నాజర్ ఎర్రటి యూరప్ సీమలకు పోనున్నాడు. దారిలో, పశ్చిమ జర్మనీలో ఆతడికి సత్కారాలు చేయ వచ్చునా? దేశంలోకివిల్చి గౌరవించ వచ్చునా?–అనే ప్రశ్నలు వచ్చినవి.

బ్రిటన్, అమెరికాలు తమ సహారక్షణ సహచరిద్రైన ప. జర్మనీకి ఆ నాజరును అవిధంగా సన్మానించవద్దన్నారు.

నాజర్ పాశ్చాత్యరాజ్యాలపై తీవ్రాతి తీవ్రంగా వున్నమాట నిజమే. ఐనా, ఆ తీవ్రత తగ్గేదెప్పటికి? ఉభయులు 'పగ'లు సాధించుకుంటారా? ఎంతకాలం?

నూయబ్‌దారి తప్పన్నర. ఇశ్‌గళం గళమని ఖాళింది నాజర్‌తో సంబంధా లను వృద్ధిపరచుకోవలెనుగాని, ఆతణ్ణి సాధించడం న్యాయమా?

ఔదార్యంతో ప్రవర్తిస్తే, నాజర్ పాశ్చాత్య రాజ్యాలకు అతి సన్నిహితుడవు తాడు. ఇజ్రాయిల్–అరబ్బీ సంబంధాలను కూడా వృద్ధిచేయవచ్చును.

• • •

టీటో – క్రూషేవ్‌గారలు కలిసి ఏం మాట్లాడుకున్నారు? వారి సంభాషణలు ముగిసినతర్వాత వెల్వడిన ప్రకటనవలన ఏమీ తెలియలేదు. అన్ని సంగతులు చర్చించుకున్నారన్నారు. అంతే.

మళ్ళీ, ఒక ప్రపంచ కమ్యూనిస్టుసభ గావించి, ఎర్రచైనా సమస్యను చర్చించే ఆలోచన ఒకటి వున్నదని మార్షల్ టిటో తెలుసుకున్నాడు. దీనివల్ల అయ్యేదేమీ లేదని రష్యానియుంతకు తెలియజెప్పడానికే ఆయన, (ఫిన్లాండుదాకా వేరే పనిమీద వెళ్లినవాడు) క్రూషేవును చూడడానికి వెళ్ళినాడని విషయజ్ఞులు భావిస్తున్నారు.

నిజానికి, ప్రపంచంలో అత్యధికంగా క. పార్టీలలో, ఇతర్రతా రష్యాప్రావందిక నీతి సౌమ్యంగా వున్నదని, ఎర్రచైనా ధోరణి విద్వారంగా వున్నదని తెలిసి పోయింది. ఈ భావాన్ని పెంపుజేయవలెనే గాని, మళ్ళీ ఎర్రచైనా మూర్ఖులను చర్చ లకుపిల్చి, ప్రచారానికి వారికొక అవకాశం ఇవ్వడం వివేకంగాదు.

• • •

లావోస్ సమస్యను పరిష్కరించ డానికి పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు చర్చించుకున్నదిగాక పోలాండ్‌ద్వారా ఒక సూచన జరిగింది. అదేమంటే కెనడా, పోలాండ్, రష్యా, అంగ్లసీమ, ఇండియా, లావోస్ పార్టీలు కలిసి, చర్చించి, పరి ష్కార మార్గాన్ని వెతకవలెనని. దీనికి అంతా ఒప్పుకున్నారు. మనమే కొరవ జేసుకోవడం ఈ విధంగా ఫలించడం ముదావహం. కాని, ఎర్రచైనా ఒప్పుకో లేదు.

లావోస్‌లో అమెరికావిమానాలుయుద్ధ రంగప్రాంతంలో విహరిస్తున్నవి. పర్యవే క్షణ చేస్తున్నవి. ఆ పర్యవేక్షణ ఆగిపోవ లెనని లావోస్ 'తటస్థప్రధాని' అభ్యర్థించా డని అన్నారు. మళ్ళీ అట్టి ఆజ్ఞ ఇవ్వలేద న్నారు.

ఆ ప్రాంతంనుంచి వైదొలగవలసిందని రష్యా అమెరికాను హెచ్చరించింది. కాని, ఉత్తర వియత్నాం మద్దతునుపొంది, లావోస్‌లోని ఎర్రటి కక్షయొక్క దళాలు లావోసంతామింగేస్తూవుంటే అమెరికన్లు ఈ హెచ్చరిక పాటించరు.

ఒకసారి లావోస్ ప్రపంచ యుద్ధం వరకు ప్రాకే పరిస్థితి వచ్చివుండెను. ఆ ప్రమాదం అప్పుడు తప్పింది. కాంగో, క్యూబా సీమలలో అట్టి ప్రమాదం వచ్చి, తప్పి, మళ్ళీ ఆ లావోస్‌లోకే అది పరు గెత్తి వచ్చింది.

కాని, బుద్ధివచ్చిన పెద్దలు ఆరవడ ఈ అపాయపు శనేశ్వరాన్ని పెరగనివ్వరు.

పోలాండ్ కృషి సఫలమైతే, పరిస్థితి సర్దుకోవచ్చును.

వారం……వారం

(3–వ పేజీ తరువాయి)

మని గమనించేది. 10) బట్టల (వస్త్రం) ధరలను అదుపులోకి తెచ్చేనిమిత్తం మళ్ళీ త్వరలోనే చర్చలు జరుగవచ్చును.

ఈ కార్యక్రమమంతా చక్కగాసాగితే, రేషనింగ్ అవసరం వుండకపోవచ్చును. పి.యల్. 480 సూత్రంప్రకారం అమెరికా నుంచి మనకువచ్చే సప్లయిలు ఆగకుండా వస్తూవుంటే మనం కృతార్థులము. ఇది పాటిల్ సిద్ధాంతం. మనం ఎక్కువగా పండించలేనంతవరకు ఇదే శరణ్యం.

విద్య–వైద్యం ప్రజలకు మరింత ప్రయో జనకరంగా వుండేట్లు చేస్తున్నారు. దొంగ రకం, కల్తీమందులను కనిపెట్టి, వాటిని మార్కెట్‌లోకి రాకుండా జేస్తున్నారు. చిన్నచదువులవారికి కావలసిన వృత్తి విద్యలు నేర్పించడానికి ఏర్పాట్లు జరుగ నున్నవి. జీతగాళ్లకు కొత్తవుత్సాహం కలి గింది. చాగ్లా మాంత్రికుడుగదా! అతడి మూల్గాన మన చదువులన్నా బాగు పడుతవి.

• • •

లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రిమండలి లోకి అదనంగాచేరిన ముగ్గురి విషయంలో ఎవరి అభిప్రాయాలు వారు వెల్లడిస్తున్నారు. అది సహజం.

తండ్రికంటె దీక్ష గట్టిదేనని ఇదివరకే ఈ కీర్తిక లో మనవిజేసివుంటిమి గనక ఇందిర ప్రవేశం సర్వసమ్మతమైతే తప్పు లేదని మా అభిప్రాయం. ఈమెకిర్చినశాఖ ఏదైనా, అచిరకాలంలో ఈమె దేశానికి అనేకవిధాల తోడ్పడగలదని మానమ్మకం.

ఇందిర ప్రియదర్శిని. తల్లిదండ్రులు పెట్టినపేరులో అర్థమున్నది. ఈమె వశీ కరణశక్తిగల హేతువును మరొకదానిని గమనించండి. సత్యంబ్రూయత్ – ప్రియం బ్రూయత్ అనే విషయంకూడా ఈమె ఎన్నడూ మరువదు.

మనకు ముమ్ముందురాగల విషమవరి స్థితులందు ఈమెయే మనకు, సౌమ్యశ్రీకి (ప్రధానికి) అనేకవిధాల చేదోడు వాదోడు కాగలదు.

సంకల్పశుద్ధిగల మొరార్జీ వెలుపల వుండడమే మంచిది. ఇది దైవనిర్ణయం మనుకోండి. రాబోవు కాంగ్రెస్ అధ్యక్షుడు ఆతడేగవక అయినా, సంస్థలోనూ–ప్రభు త్వంలోనూ చేరినకుల్ని చాలవరకుపోలు రెండూ బాగుపడగలవు.

• • •

సౌమ్యశ్రీ చేసిన మార్పులలో కూర్పు లలో సుబ్రహ్మణ్యానికిచ్చిన శాఖ మహోక్లిష్ట మైనది. లోహ్యపవంటానికి ఈయనపోకడ నష్టదాయకమైనా, వ్యవసాయక్షేత్రాలకు లాభదాయకమని విశ్వసింతాం.

సుబ్రహ్మణ్యం సూక్ష్మగ్రాహి. పట్టింది బంగారమౌతుంది. చదువరి. ఆలోచిస్తాడు. పరిశ్రమిస్తాడు. చూదాం మన తిండితిప్పల సంగతి ఎట్లా చేస్తాడో.

జనవాణి

(8 వ పేజీ తరువాయి)

జి. సి. కొండయ్యపై విమర్శ – ఒక వ్యాఖ్య

వారంవారం ఎవ్వరూ దర్శనమీయని ఒక స్థానిక పత్రిక యింతకో పిదో మునిగిపోయినట్లు 7–6–64 తేదినుండి 13–6–64 లోపల ఒక సప్లిమెంటుతో సహా మూడుసంచికలు వెలువరించింది. ఈ మూటిల్లోను శ్రీ జి. సి. కొండయ్యగురించి ప్రముఖంగా విమర్శ చేయబడింది.

కొండయ్యగారిపై ఆపత్రిక చేసిన విమ ర్శలో ప్రధానమైనఅంశంఒకటే– కమ్యూ నిస్టులతోకలసి పంచాయతీఎన్నికల్లో పని చేశాడని. అట్లా విమర్శించమని వారిని యెవరో వత్తిడిచేసినట్లుంది. లేకుంటే నిజంతెలుసుకోకుండానే వారు వ్రాయమన్న దంతా వ్రాసివుంచరు. ఆత్మకూరు తాలూకాలో కొండయ్యగారు పంచాయతీ ఎన్నికల్లోపాల్గొన్నది స్వల్పమే. అసలు కమ్యూనిస్టుపార్టీ ఆత్మకూరు తాలూకాలో పోటీచేసిందేమీలేదు. ఆత్మకూరు ప్రెసిడెం టైన యానాదిరెడ్డిగారు కమ్యూనిస్టుఅని బహుశ వారు వూహించుకున్నట్లున్నారు. 1962 ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ శ్రీ అనం సంజీవరెడ్డిని బలపర్చినపుడు శ్రీ యానాదిరెడ్డి స్వతంత్రపార్టీకిచేశాడు. ఆయన ఏపార్టీకిచెందని స్వతంత్రుడు. కమ్యూనిస్టుగా పోటీచేసిన ఒకేఒకగ్రామం గుంపర్లపాడులో శ్రీ నర్సారెడ్డిని కొండయ్యఅనుచరులు ఓడించారు.

నెల్లూరుజిల్లా రాజకీయాలు క్లుప్తంగా నైనా తెలిసినవారికి ఆవ్రాతల్లో యెంత నిజ ముందోఅర్థమవకపోదు. గతజనరల్‌ఎన్ని కల్లో జిల్లాలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ రహస్య ఒడంబడికచేసుకొని ఆత్మకూరు, రాపూరులలో కాంగ్రెసును కమ్యూనిస్టులు బలపర్చడం; నెల్లూరు, కోవూరు, నెల్లూరు రూరల్‌లలో కాంగ్రెసు కమ్యూనిస్టులను బలపర్చడం; ఇప్పుడు పొదిలి, కనిగిరి, కందుకూరుతాలూకా పంచాయతీఎన్నికల లోను, సమితుల్లోను కాంగ్రెస్ కమ్యూ నిస్టులతో మిలాఖత్ అయి, తమకు యిష్టంలేని, లోంగని కాంగ్రెసువారిని భ్రష్టుపట్టించను చేసిన, చేస్తున్న బతం త్రాలు యెవరు దాచగలరు?

పోని ఆత్మకూరులో తిరుపతినాయుడు, పొదిలిలో నారాయణస్వామి, కందు కూరులో చెంచురామానాయుడు, కోవూరులో మేనకూరువారు, రేబాల దశ రథరామిరెడ్డి, వెంకటగిరిలో వెంకట స్వామిరెడ్డి వగైరాలు కాంగ్రెసువారుకాదా? వీరిని తుడిచిపెట్టాలని చేసినప్రయత్నాలు యెవరికి తెలియవని ఆ పత్రిక ఆవ్రాతల్వ్రాయడం? కాంగ్రెసంటే ఒకరిగుత్త ఆస్తికాదు. దానిని వ్యతిరేకించి నంతమాత్రాన కాంగ్రెసు వ్యతిరేకతకాదు. దీనిని గుర్తించకుండా కొండయ్యమీద విరుచుకపడడం ఏమిన్యాయం?

—వి. రామరెడ్డి.

నేను కమ్యూనిస్టుకాదు

జమీన్‌రైతులోను, మరికొన్ని స్థానిక పత్రికలలోను నన్ను కమ్యూనిస్టుగా చిత్రిం చడం విచారకరం. అట్లనే ఆత్మకూరు పంచాయతీ కమ్యూనిస్టుల హస్తగతమైం దని వ్రాయడం శోచనీయం. ఆత్మకూరు పంచాయతీలో రమణారెడ్డిని వ్యతిరేకించిన వారిలో వివిధ అభిప్రాయాలు కలవా రున్నారు. నేను కమ్యూనిస్టుపార్టీ సభ్యుణ్ణి కాను. ప్రజలకు ఏ వర్గం మంచి చేయగల దని భావిస్తే దానిని బలపరచడం తప్ప, ఏరాజకీయ సిద్ధాంతానికి నేను తలవంచను. 1962 ఎన్నికలలో కమ్యూనిస్టులు కాంగ్రె సును బలపరిస్తే, నేను స్వతంత్రపార్టీ అభ్యర్థిని బలపరచాను.

—ఇందూరు యానాదిరెడ్డి.

IN THE COURT OF THE DISTRICT MUNSIFF OF KUPPAM.

O. E. P. No. 108 of 1962. O. S. No. 45 of 1962.

R. Balarama Chetty (Died) by L. Rs R. Rangaiah Chetty and Others —Plaintiffs - Decree Holders.

B. Chowdi Reddi —Defendant - Jugment Debtor.

The undermentioned immovable properties of the defendant J. D., B. Chowdi Reddi, are ordered to be sold in Court above-noted between 11 A. M., and 5 P. M. on 20—7—64. The other particulars of sale can be had at the Court on the date of sale. The intending bidders may attend the sale with necessary funds.

— SCHEDULE —

Chittoor Registration District - Palmaner Sub-Registration District - Palmaner Taluk, lands situate in the village of Varadareddipalle alias Chandamamagudi, hamlet of Dandapalle, Palmaner Taluk, owned and possessed by the defendant J. D B. Chowdi Reddi.

S. No	Survey No.	Wet or Dry	Extent A C.	Remarks.
1.	800-1	Wet	0—28	Full in all these numbers.
2.	800-2	Wet	0—22	
3.	804-1	Wet	1—89	
4.	807-2	Dry	8—46	
5.	807-3	Dry	3—66	

—P GURUNADHAM - Advocate for D.H.

నర్సాపురం సబ్ కోర్టులో

E. P. No. 66 of 1963 O. S. No, 46 of 1961

శ్రీరాజా కలిదిండి వరాహ వెంకమాంబాదేవిగారు ... —వాది.

1. యల్లా నారాయణస్వామి, 2. యల్లా సూర్యారావు, 3. యల్లా రత్తమ్మ, 4. యల్లా నారాయణమూర్తి మైనరైనందున గార్డియన్ తండ్రి 2-వ ప్రతివాది, 5. శ్రీరాజా కలిదిండి కుమార వెంకటసూర్యనారాయణ రాజబహదర్‌గారు (వాదికర్త) —ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీబాకీకి 1 TO 4 ప్రతివాదుల తాం యీ దిగువ స్థిరాస్థిని 1–7–64 తేదీ పగలు 10 గంటలు లగాయతు హైకోర్టువారి ఎదుట వేలంవేయ బడును గనుక వలయువారు పాడుకొనవచ్చును.

—: షెడ్యూలు : —

పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం తాం నరసాపురం సబ్ డివిజనులో చేరిన మొగల్తూరు గ్రామం తాలూకు ఆస్తివివరం:—

1. జిరాయితీపల్లం ఆర్. యస్. నె 974–3 రు యె 2–40 ట్లలో 1/5 వంతుకు హద్దులు:- [తూ] యీనెంబరులో యాల్ల సుబ్బ రాజుగారి భూమి [ద] తిరుమాని వెంకన్న భూమి [ప] పుల పర్తి అనంతయ్యగారి భూమి యీ హద్దులుమధ్య — యె 0–48 ట్లు.
2. జిరాయితీ పల్లం ఆర్. యస్. నె 943–1 రు యె 1–00 ట్లలో 1/5 వంతుకు హద్దులు:- [తూ] యాళ్ళ ముత్యంగారి భూమి [ద] అద్దంకి వెంకటరత్నంగారి భూమి [ప] అనంతపల్లి నర సింహంగారి జుమాళ్ల భూమి [ఉ] గవర్నమెంటు గయాళ యీ హద్దులమధ్య — యె 0–20 ట్లు.
3. జిరాయితీ మెరక ఆర్ యస్. నె 757–13 రు యె 0–26 ట్లులో [తూ] యల్. ఎఫ్. రోడ్డు [ద] యల్. ఎఫ్. రోడ్డు [ప] బండి కావనాయి యిల్లు [ఉ] కడలి కృష్ణమూర్తి, యీ. ముత్యాలు గార్ల స్థలం యీ హద్దులమధ్య — యె 0–19 ట్లు. సెంట్లు భూమి యిందు నిర్మాణంలోయున్న మేడ, సదరు మేడ యొక్క తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, దూలములు పైకప్పు వగైరా యావత్తు గృహభాగములు సహాయున్నా
4. జిరాయితీమెరక ఆర్. యస్. నె 757–11 రు యె 0–29 ట్లు భూమికేతు పూరాయున్నా — యె 0–29 ట్లు.
5. జిరాయితీ మెరక ఆర్. యస్. నె 757–12 రు యె 0–25 ట్లలో తూర్పువైపు సగంవంతుకు హద్దులు:- [తూ] దంతులూరి సూర్య నారాయణరాజుగారి భూమి [ద] రోడ్డు [ప] యల్లా నారాయణ స్వామి వగైరాల భూమి [ఉ] కడలి కృష్ణమూర్తిగారి భూమి యీ హద్దులమధ్య — యె 0–12½ ట్లు

—వెరశి:- యె 1–28½ ట్లు

భూమిన్నీ, యిందలి నానావిధ ఫలవృక్షములున్నూ 3-వ ఐటంలోని మేడ, పైకప్పు వగైరా నానాగృహోపకరణములున్నూ, వంటనీటి, మురుగునీటి, వసర్లు యావత్తు యీజమెంటు హక్కులుసహా.

సదరు షెడ్యూలు దాఖలా భూమి 19–11–50 తేదిన రూ. 3000/- లు నె 1-కి 100 కి రూ. 1-2-0 చొప్పున వడ్డీతో యిచ్చుటకు వాది కర్తగారిపేర ప్రతివాదులు వ్రాయించి యిచ్చిన అస్వాధీనం తనఖాబాకీకి లోబడి ఏకలాటుగా వేలం కాబడును. సర్కారుపాట రూ. 6000 లు.

——గాదె మాణిక్యంగుప్త, వాదివకీలు.

పంచాయతీలు

(5 వ పేజీ తరువాయి)

సిద్దీపురంకు శ్రీ

కోవూరు తాలూకా సిద్ధీపురం పంచాయతీకి శ్రీమతి ఎద్దుల నారాయణమ్మ అధ్యక్షురాలుగా ఎన్నికైనారు. వెన్నెలకంటి రాఘవయ్యగారి గాంధీ జనసంఘీయుడు చొక్కా చెంచయ్య వైస్ప్రెసిడెంటు అయినాడు.

కాలేజి విద్యార్థి ఎన్నిక

పైడిపాడులో, వి. ఆర్. కాలేజి బి. ఏ. విద్యార్థి నాగినేని సుబ్బరావు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినాడు. బోయపాటి కాశీరావు ఉపాధ్యక్షుడైనాడు.

ఇచ్చట కమ్యూనిస్టులు ఘనమైన పరాజయాన్ని పొందారు.

రామచంద్రాపురం అగ్రహారం

గత సాధారణ ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థిగా కొండపి నియోజకవర్గంలో పోటీ చేసిన రాచ వెంకయ్య స్వంతవూరు యిది. 8 సీట్లలో ఒక్క సీటు సంపాదించుకునే వరకు కమ్యూనిస్టులకు బ్రహ్మప్రళయమై పోయింది. 7 స్థానాలు పొందిన పాత ప్రెసిడెంటు పావులూరు రామయ్య తిరుగా అధ్యక్షుడయ్యారు. తొట్టెంపూడి వెంకట సుబ్బయ్య ఉపాధ్యక్షుడు.

తెలుగురాయపురంలో హరిజనుడు

చేజర్ల సమితికి చెందిన ఈ గ్రామంలో కలువాయి కమ్మలయ్య అను హరిజనుడు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినాడు. ధనికులు విద్యావంతులున్న ఈ గ్రామంలో ఒక హరిజనునికి అవకాశమివ్వడం అభినందనీయమే.

అమ్మవారిపాళెంలో ఆదెయ్య

శ్రీ కొమ్మి ఆదెపనాయుడు వర్గం పోటీ లేకుండా 4, పోటీలో 5–మొత్తం తొమ్మిది స్థానాలను పొందగలిగింది. గడుపూడి కృష్ణయ్య వర్గం ఓడిపోయింది.

జమ్మవరంలో వుత్సాహి

వుత్సాహవంతుడైన యువకుడు, రచయిత అయిన మాలెపాటి మధుసూదనరావుచౌదరి నిర్పోటీగా అధ్యక్షుడైనాడు. దివ్వెల మాలకొండయ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడినాడు.

కొత్తపాళెంలో హరిజన

నెల్లూరు తాలూకా కొత్తపాళెం పంచాయతీ ఈసారికూడా హరిజనుల్నే అధ్యక్షుడుగా ఎన్నుకున్నది. అధ్యక్షుడేకాదు, ఉపాధ్యక్షుడుకూడా హరిజనుడే. ఈపంచాయతీలో హరిజనులకి 4 స్థానాలు, ఇతరులవి 3. ఏడు స్థానాల్లో ఒక్కదానికి మాత్రం పోటీ జరిగింది. హరిజనులు, సవర్ణులు కలసిన ఈ స్థానం హరిజనుల్నే వరించింది.

ఈదూరు వెంకయ్య–అధ్యక్షుడు; నక్కా రామయ్య–ఉపాధ్యక్షుడు.

కాదలూరు

శ్రీ మారంరెడ్డి పాండురంగారెడ్డి అధ్యక్షుడుగ ఎన్నికైనారు. సమితిఅధ్యక్ష అభ్యర్థిత్వ ఆశవున్న కాంగ్రెస్ యువకుడు ఈయన.

పెద్దచెరుకూరు

మనేలోలు వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షుడుగ, నాగారెడ్డి పేరారెడ్డి వుపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఎనిమిదేళ్ళు అధ్యక్షుడుగావుండిన పలగాని రామచంద్రా రెడ్డిగారికి 8 ఓట్లు మాత్రమే వచ్చాయట!

వంటపాళెం పాతప్రెసిడెంటు

సర్వోదయ సేవకునివలె నిరాడంబరంగా, నిజాయితీగా వుండేపాతఅధ్యక్షుడు శ్రీ సి. వి. శేషారెడ్డి క్రొత్తఅధ్యక్షుడుగా ఎన్నికైనాడు. పోటీలేకపోవడం శేషయ్య సర్వప్రియత్వానికి, ప్రజారంజకత్వానికి నిదర్శనం. ఉపాధ్యక్షుడుగా, అధ్యక్షునికి అన్నివిధాలా సరిపోయేవుత్సాహి, ఈ ఊయేటే ఓటుకు అర్హమైన యువకుడు శ్రీ కర్నేటి వెంకటశేషారెడ్డి ఎన్నుకోబడినాడు.

సోమరాజుపల్లె పంచాయతీ రాజకీయాలు

ప్రజావ్యతిరేకతను గమనించి వేసిన నామినేషను వుపసంహరించుకున్న పాత ప్రెసిడెంటు, తనప్రత్యర్థులైన పాముదూరు వెంకటరామరెడ్డి, బాషా సాహెబులతో కలసి,ధనవంతురాలైన శ్రీమతి వేణుంబాక శ్రీనివాసమ్మనునిలిపి, జాగర్లు పెట్టింది, ఆమెనుఓడించారు. పోటీ లేకుండవచ్చిన కలి నారపరెడ్డిని, రామకృష్ణారెడ్డిని అధ్యక్షులుగా రాకుండాచేయాలని, ముసనబు అనరాతో ముస్లిములను ప్రలోభపరచి మగ్గం వెంకయ్య అనుహరిజనుల్నే ప్రెసిడెంటుగా జేసారు. ఏకారి సాహెబు వుపాధ్యక్షుడైనాడు.

ఈ విధంగా కుతంత్రాలతో తన మనిషిని అధ్యక్షుల్ని చేసిన రాఘయ్య, తన వ్యతిరేకులమీద దాడులు ప్రారంభింపజేసాడు. పాముదూరు కోటారెడ్డి తోటకరగోత వత గొట్టి బండ్లతో తోలి పారవేశారు. పెంకాయ పిల్లలను కుమ్మనుద్దంజేశారు. ఇంకేమేమి అఘాయిత్యాలు చేస్తారో తెలియదు. వీటికంటా కొత్త అధ్యక్షుని అనుచరులైన హరిజనులు ప్రయోగింపబడుతున్నారు. క్రొత్త అధ్యక్షుడు ఈ విధంగా వ్యక్తిత్వాన్ని పోగొట్టుకోవడం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. వీరు ఇప్పటైనా ఎవరో స్వార్థప్రయోజనాలకు సహాయకారి కాకుండడం బాగుంటుంది. ఇందుకూరుపేట పోలీస్ ఈ దౌర్జన్యకాండకు వెంటనే స్వస్తి చెప్పించడం అవసరం. —ఓ. వి.

ఇందుపూరులో బస్వారెడ్డి శంకరయ్య ఓటమి

ఇందుపూరుకు మకుటంలేని రాజులుగా బయట ప్రపంచంచేత భావించబడే కమ్యూనిస్టు నాయకులు శ్రీ బస్వారెడ్డి శంకరయ్య, శ్రీ పిల్లారు దశరథరామయ్య సభ్యులుగా కూడా రాలేకపోవడమేగాక, వారి వర్గమంతా పూర్తిగా తుడుచుకొని పోయింది. పంచాయతీలోని 9 స్థానాలు కాంగ్రెస్ అభిమానులవశమై, శ్రీ దామవరపు నారాయణరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ నూకలపాటి గోపాలరెడ్డి ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. బస్వారెడ్డికి 39 ఓట్లు వస్తే, వారితో పోటీచేసిగెల్చిన నారాయణరెడ్డికి 90 ఓట్లువచ్చాయి. అట్లనే పిల్లారు దశరథరామయ్యకు 31 ఓట్లు రాగా, వారి ప్రత్యర్థికి 88 వచ్చాయి. కమ్యూనిస్టు నాయకుల పలుకుబడి ఎంతఘనంగావుందో చూడండి!

మాముదూరుకు విద్యావంతుడు

ఆత్మకూరుతాలూకా మాముదూరు పంచాయతీఅధ్యక్షుడుగా విద్యావంతుడైన శ్రీ కిడ్డన రమణారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ తిరుమలరెడ్డి రంగారెడ్డి ఎన్నికైనారు. రమణారెడ్డి వి. ఆర్. కాలేజి యూనియన్ అధ్యక్షుడుగావుండిన చైతన్యవంతుడైన యువకుడు. 9 స్థానాలలో పాతఅధ్యక్షుని వర్గానికి రెండుస్థానాలుమాత్రమేవచ్చాయి.

ముదివర్తి జాబు

దేవిరెడ్డి కోదండ రామ రెడ్డిగారి కొట్నింటి 7 స్థానాలుకావన్ని, 8 సీట్లని; రహస్య ఓటింగువల్ల తాకమాత్రైనచేపిశేదని, కోదండరామరెడ్డిగారివల్ల హరిజనాది సామాన్యజలకుండిన ప్రేమాభిమానాలే వారి విజయానికి కారణమని సామతోటి చిన్నయ్య అను హరిజనుడు వ్రాస్తున్నాడు.

శ్రీ కోదండరామరెడ్డి ఇంతటి ప్రజానురంజకుడనిపించడం సంతోషదాయకమైన విషయమే.

దువ్వూరు పాత అధ్యక్షుడు

పాత అధ్యక్షుడు శ్రీ కొల్లి వెంకటరమణారెడ్డి 11 స్థానాలను గెల్చుకొని తాను తిరుగా అధ్యక్షుడయ్యాడు. ఉపాధ్యక్షుడుగా శ్రీ దాశా నరసారెడ్డి ఎన్నుకోబడినాడు.

వెంకటరమణారెడ్డి పదవిని అలంకారానికికాక, గ్రామాభ్యుదయానికి వుపయోగపెట్టే సామ్యుడైన అధ్యక్షుడు.

నాయుడుపాళెంలో న్యాయవాది

నాయుడుపాళెం అంటే చిత్రనిర్మాత అల్లారెడ్డి శంకరరెడ్డిగారి స్వగ్రామం. ఈ పంచాయతీలో అల్లారెడ్డి సుందరరామరెడ్డి వర్గం 7 స్థానాలలో 5 గెల్చుకొని పంచాయతీని హస్తగతంచేసికొన్నది. సుందరరామరెడ్డిగారి కుమారుడు, యువన్యాయవాది అయిన శ్రీ జగన్మోహనరెడ్డి అధ్యక్షుడుగ శ్రీ మాదాల వెంకటస్వామి ఉపాధ్యక్షుడుగ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

సందనమూడికి శ్రీ

సూళ్లూరుపేట తాలూకా సందనమూడి పంచాయతీ అధ్యక్షురాలుగా శ్రీమతి వేనాటి ధనమ్మ పోటీలేకుండా ఎన్నుకోబడింది. 50 ఏండ్లవయస్సుగలఈమె వేనాటి తాతారెడ్డిగారి ధర్మపత్ని.

రావలకొల్లులో మహిళ

ఆత్మకూరుతాలూకా రావలకొల్లు అధ్యక్షురాలుగా శ్రీమతి కల్లగుంట్ల సుబ్బమ్మ ఎన్నుకోబడింది. శ్రీ పోలిరెడ్డి చెన్నారెడ్డి ఉపాధ్యక్షుడు. తాలూకాలో స్త్రీ అధ్యక్షురాలైన పంచాయతీ ఇదొక్కటే.

*** పల్లెలు ***

(5 వ పేజీ తరువాయి)

తులు వుపన్యసించారు. వెయ్యిమంది పేదలకు అన్నదానం జరిగింది. రాత్రి స్వతంత్ర సినిమాహాలు యజమాని సినిమా ప్రదర్శనం మానివేసి దివంగతుడైన నాయకుని పట్ల తనభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్నంతా బాలభట సంఘంవారు వుత్సాహంగా నిర్వహించారు.

• • •

8 తేది ఈపూరులో శ్రీ నెహ్రూ ఆత్మశాంతికి పేదలకు కడుపునిండా భోజనం పెట్టబడింది. వుత్సవము, సభ, ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ అనంతరాజు రామకృష్ణరావు, శ్రీ పోలారెడ్డి వెంకటశేషారెడ్డి, పండరినాథ రైసుమిల్లువారు తమ సహాయ సహకారాల నందజేసారు.

నార్తురాజుపాళెం

జూన్ 16 తేది నుండి త్రాగుడు మానాలని, అమ్మకం నిలిపివేయాలని కార్మిక వర్గాలవారు ప్రతిజ్ఞపూనారట. వుశ్చత్తి–అమ్మకందార్లకు ముందే నోటీసులుకూడా జారీచేశారట. నీరా పేరుతో అమ్మబడుతున్న కల్లునుకూడా అదుపులో పెట్టవలసిందిగా వారు ప్రొహిబిషన్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ మందపాటి రమణారెడ్డి, ఆదిశేషయ్య ప్రభృతులకృషి, ప్రోత్సాహాల ఫలితమిది. ఈ దీక్షను పట్టుదలగా కొనసాగించగలిగితే అభినందనీయంగానే వుంటుంది.

బొట్లగూడూరు దేవస్థానం

రామలింగేశ్వర దేవస్థానానికివున్న 80 ఎకరాల మాగాణిభూమిలో సగం ఆలయ నౌకర్ల ఆధీనంలోవుంటే, మిగతసగం మేనేజింగు ట్రస్టీగారి అనుభవంలోవున్నది. ఆలయంలో లింగంలేదు; ధ్వజస్తంభంలేదు; ప్రాకారాలు పడిపోయినవి; కథకు అది ట్రస్టీగారి పశువుల కొట్టంగా మారిపోయింది. దేవలయ ఆదాయాన్ని అనుభవించి, దానిని దుస్థితిపాలుగావించడమే కాదు, ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తుకూడా కట్టకుండా వెయ్యిరూపాయలవరకు పేరుకపోయినట్లు తెలుస్తున్నది. గుడినేకాక, గుడిలోని లింగాన్నికూడా మ్రింగేవారంటే ఇలాంటివారేనేమో!

దేవాలయశాఖ ఈ విషయంలో తక్షణం దర్యాప్తుచేసుకొని, ఈ దేవాలయాన్ని పునరుద్ధరించి, దాని ఆదాయం సక్రమంగా వినియోగమయ్యేట్లు చూడవలసిందిగా కోరుతున్నాము. —గ్రామస్థుడు

ఒంగోలు

(5 వ పేజీ తరువాయి)

వాటర్ సప్లయి స్కీము అవకతవకలుగా తయారైందని రుజువవుతున్నది. ఒంగోలు కటువు తీరేదెన్నటికో?

• • •

7 తేదిన ప్రధాని నెహ్రూ చితాభస్మ పేటికను మంత్రి వి. సి. గారు రైలులో నెల్లూరుకు తీసుకొనివస్తుండగా, ఒంగోలు స్టేషనులో ఉదయం 11 గంటలకు రైలు ఆగినప్పుడు, వేలాదిప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు. మున్సిపల్ చేర్మెన్ శ్రీ వరదా నారాయణరావు చితాభస్మపేటికపై పెద్ద పూలమాలవుంచారు. జిల్లాకాంగ్రెస్అధ్యక్షులు శ్రీ ఆర్. నారపరెడ్డిగారు యెందువల్లనో రాలేదు.

• • •

ఒంగోలుతాలూకాలో ఆర్. టి. సి. బస్సులు ప్రయాణీకులను చాల ఇబ్బందులు పెడుతున్నవి. దాదాపు ప్రతిబస్సుకు గేటు దగ్గర తలుపులు విరిగిపోయివున్నవి. జనరద్దీ తగ్గించడానికి ఆర్. టి. సి. వారు 12 మందిని స్టాండింగ్ పాసింజర్లను యెక్కించుకుంటున్నారు. ఇందువల్ల తలుపులు లేకపోవడం మరీ ప్రమాదంగావున్నది. మేదరమెట్లకు, టంగుటూరుకు వెళ్లే ప్రయాణీకులరద్దీ విశేషంగావున్నదిగనుక స్వల్ప దూరపు బస్సులు సిటీబస్సులమాదిరిగా నడిపితే యెంతోబాగుంటుంది.

• • •

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లామున్సిఫ్‌గా శ్రీ సి. ఎల్. నరసింహారావుగారిస్థానే, శ్రీ బి. నరసింగరావుగారు చార్జి తీసుకున్నారు. ఒంగోలు అడిషనల్ మున్సిఫ్ మాజిస్ట్రేటుగా శ్రీ పి. బుచ్చిరాజుస్థానే, నెల్లూరు కూములూరిశివరామయ్యపంతులుగారికుమారుడు శ్రీ టి. జయశంకర్ ప్రమోషన్‌మీద నియమింపబడి చార్జి తీసుకున్నారు. —హ. వి.

కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

హాకులు చేస్తున్న కృషిచూస్తుంటే కాలేజిపట్ల మరింత గౌరవం పెరుగుతుంది. తెలుగుదేశం నలుమూలలా గాలించారు. వుటవర్తి నారాయణాచార్యులగారికీ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారికీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లిచ్చారట. వుటవర్తివారికి వివిధ భాషాకోవిదులుగా, భాషావిజ్ఞానకాణాచిగా మంచిపేరుంది. ఇంద్రగంటివారు సవ్యసాహిత్యంలో నిబ్బరంగా కృషిచేసి గణనీయంగా సేవచేసిన సౌమ్యులుగా గౌరవంవుంది. ఇద్దరూకూడా విశ్వోదయకు భూషణాలుగా వుండదగినవారు. 'మీనియన్‌ను గుర్తించి, వుత్తమతకు విలువనిచ్చి, ప్రతిభను తమ విశ్వోదయ అవరణంలో ప్రోదిచేయాలనే వీరి నిరంతరకృషి అవశ్యప్రాయమైంది. పిజిక్స్‌శాఖకుకూడా ఒక పి. హెచ్‌డి వున్న శాస్త్రవంతితుల్నే తీసుకొనిరావాలని ప్రయత్నిస్తున్నారట. విశ్వోదయ మరింత విస్తృతమై విజ్ఞాన కేంద్రంగా విలసిల్లాలని మా ఆకాంక్ష. అట్లనే కావలి కాలేజితో పోటీపడి నెల్లూరు కాలేజికూడ గణనీయమైన కృషి సాధించాలని మాకోర్కె.

హెచ్చరిక

నెల్లూరు బృందావనంలో వుండే నా ఇల్లు వార్డు నెం 15 రు; డోరు నెం 263 కును రిజిస్టరు లీజుపత్రముద్వారా 1.శ్రీ భాకోల్లు సుబ్బయ్యశెట్టి 2. కూరపాటి పిచ్చిరెడ్డిగారలు బాడుగకు తీసుకొని హోటల్ అన్నపూర్ణ అనుపేరట హోటలు వ్యాపారము జరుపుకొనుచు దానిని నాయొక్క లిఖితపూర్వకమైనఅనుమతిని పొందకనే 1. సింగరాయకొండ వాస్తవ్యులు పద్మనాభుని నర్సింహులుశెట్టి 2. మాదాల సుబ్రహ్మణ్యం అనువారలకు సబ్ లీజు యిచ్చివున్నందున, నేను చట్టప్రకారము వారలందరిపై వ్యవహారములు కోర్టులో చేయుచున్నాను. పై వారివల్ల సదరు బిల్డింగును బాడుగకు ఎవ్వరు తీసుకొనగూడదు. అట్లు తీసుకున్నను నన్ను బద్ధగించబాలదు. నాకు అగు యావత్తు కష్టనష్టములకు అట్టివారు బాధ్యులగుదురని తెలుపడమైనది.

పులుగుండ్ల అన్నపూర్ణమ్మ.

నెల్లూరు, 17–6–64.

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 11 of 1964

In the matter of granting of a succession certificate for the debts due to Late Innamuri Seshaiah garu, Rajahmundry.

Innamuri Basavaraju —Petetioner.

Innamuri Pichamma w/o Seshayya —Respondent.

ఈ నెంబరులో లేటు యిన్నమూరి శేషయ్యగారికి రావలసిన తిరుపతి కాటన్ మిల్సు లిమిటెడ్ మద్రాసు వగైరాలలో పేరుధనంకు పీలునామాప్రకారం కుమారుడయిన పిటీషనరుకు రావలసియున్నదని అందుకు తనపేర సక్షషన్ సర్టిఫికెట్టు ఇప్పించమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసినందున సదరు పిటీషనుకు ఆక్షేపణ ఉన్నయెడల తెలుపుకొనుటకుగాను 2–7–64 తేది పగలు 11 గంటలకు వాయిదా వేయబడినట్లు ఇందుమూలముగా తెలియపర్చడమయినది.

—వి. సూర్యనారాయణమూర్తి పిటీషనరు అడ్వకేటు.

బాపట్ల సబ్ కోర్టులో

O. P. 46 of 54 E. P. 204 of 62 Executive officer Sri Venkateswaraswami Temple (General Endomments) Upputur. —T. D. H. R.

పెండపూడి సత్యనారాయణ —J. D.

గుంటూరు డి॥ బీరాల సబ్ డి॥లోచేరిన వుప్పుటూరు గ్రామంలో ప్రతివాది తాలూకు జప్తుకాబడి వేలంకావలసిన స్థిరాస్తివివరం:-

1. డి॥ నెం 210/2 రు రూ. 22–3–8 లు శిస్తుగల యు 7–89 ట్లలో నమిష్టిన ప్రతివాదికి హక్కుగల ⅓ వంతు శేరిమెట్ట D. H. R's Value రూ. 200/- లు. Amena's Value రూ. 3000/- లు.

2. డి॥ నెం 233/2 రు రూ. 18–1–2 లు శిస్తుగల యు 6–31 ట్లలో నమిష్టిన ప్రతివాదికి హక్కుగల ⅓ వంతు శేరిమెట్ట D. H. R's Value రూ. 200/- లు Amena's Value రూ. 2500/- లు.

3. డి॥ నెం 240/2 రు రూ. 6–11–3 లు శిస్తుగల యు 2–34 ట్లలో యు 1–30 ట్లు పోను నిల్వవున్న యు 1–04 సెంట్లలో ప్రతివాదికి నమిష్టిన హక్కుగల ⅓ వంతు శేరిమెట్ట D. H. R's Value రు. 30 లు Amena's Value రూ. 150–0–0 లు,

N. B: ఇ. సి. దాఖలా గవర్నమెంటువారిపేర జె. డి. వగైరాలు వ్రాయించిఇచ్చిన తాకట్టు నిల్వలోవున్నవి. గనుక ఆబాకిలో ⅓ వంతు బాకీ లోబడి వేలము కావలసివున్నది. వేలంవాయిదా 29–6–64 తేది.

—పి. మాణిక్యారావుపంతులు. బ్రా॥ డి॥ హో॥ వకీలు.

Edited, printed and published by N. SreeRamamurthy at The Zamin Ryot Pre ss, 170, Thipparajuvari Street, Nellore. (A.P)